

## అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖమాత్యులు తుమ్మల నాగేశ్వర రావు

9వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 25, జనవరి 2025 16 పేజీలు

# కోస్టారికా నుంచి ప్రతి పైసా.. రాబట్టాలి

సప్లయిర్స్‌ని ఎట్టిపరిస్థితుల్లో వదలొద్దు





మంత్రి తుమ్మల పేరిట ఆయిల్‌ఫెడ్ ఎండి వివరణ

రేగళ్ళపాటు కల్లోలంపై కొత్త మలుపు

ఆ పామాయిల్ మొక్కల కన్‌సైన్‌మెంట్ శారీరక లోపమట

ఫిజికల్ డెఫిషెన్సీకీ-జెనిటికల్ డెఫిషెన్సీకీ తేడా ఏమిటో?

80వేల కల్లింగ్ మొక్కల ధ్వంసం మాకు తెలియదు

పత్రికలకు సంతకం లేని రిజాయిండర్

సత్తుపల్లి-ప్రభాతవార్త

రేగళ్లపాడు కల్తీ మొక్కల కల్లోలం శుక్రవారం నాటికి కొత్తమలుపు తిరిగింది. ఈ నర్సరీలో పెంచబడ్డ దాదాపు 4లక్షల పామాయిల్ అంట్లపై నీలినీడలు కమ్ముకున్న ఉదంతంపై అనేక పత్రికలు కొద్దిరోజులుగా కథనాలు వెలువరిస్తున్న క్రమంలో టిజి ఆయిల్‌ఫెడ్ బయటికి వచ్చి వివరణ ఇవ్వక తప్పలేదు. పత్రికలకు రిజాయిండర్ విడుదల చేశారు. మేనేజింగ్ డైరెక్టర్ పేరిట జారీచేయబడ్డ ఇందులో పత్రికాకథనాల శీర్షికలను పొందుపరచి మరీ తమ వైపు ఏం జరిగిందో చెప్పుకున్నారు. ఇందులోని 14 పాయింట్ ని ముందుగా మనం గమనిస్తే ఇదే చాలా ప్రధానమైంది. కల్తీ మొక్కల కల్లోలంపై రాష్ట్రవ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టిసారించారని, ఈ రేగళ్ళపాడు కన్‌సైన్‌మెంట్ సప్లయిర్‌నుంచి ప్రతీ పైసా రాబట్టాలని ఆదేశించడమే కాకుండా అక్రమం ఏదశలో ఉన్నా వదిలిపెట్టొద్దని చెప్పారని ఫెడరేషన్ ఎండి ఇందులో పేర్కొనడం గమనార్హం.

సప్లయిర్ నుంచి పరిహారం రాబట్టాలన్నారంటే ఖచ్చితంగా సీడ్‌లింగ్ లోపమేనని అంతటి ఉన్నతస్థాయి విభాగం భావిస్తూ ఈ విషయాన్ని ర్యాటిఫై చేసినట్లే లెక్క. ఇక ఈ రిజాయిండర్‌లోని తత్తిమా

2వ పేజీలో...

## మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

శాఖల సమన్వయంతో భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలి

మున్నేరు రిటైనింగ్ వాల్ భూసేకరణ, నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం బ్యూరో జనవరి 24, ప్రభాత వార్త : మున్నేరు నది కిరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించేందుకు అవసరమైన భూ సేకరణ, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్

2వ పేజీలో...





## చదువుకోవడం పిల్లల హక్కు..

అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి

ఇల్లందు, జనవరి 24, ప్రభాతవార్త: ఐదు సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వయసు పిల్లలందరూ చదువుకోవడం, స్వేచ్ఛగా అభిప్రాయాలను వ్యక్తం చేయడం మీ హక్కుని మండల న్యాయ సేవా సమితి చైర్పర్సన్,



3వ పేజీలో...

## అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

భద్రాచలం ఐటిడిఏ పిఓ బీ. రాహుల్

ప్రశాంతంగా ముగిసిన గ్రామసభలు

నాలుగు పథకాలకు దరఖాస్తుల వెల్లువ

బూర్గంపహాడ్ జనవరి 24,ప్రభాతవార్త: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభల్లో అర్హులైన లబ్ధిదారులు అందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని భద్రాచలం ఐటిడిఏ పీఓ బి. రాహుల్ అన్నారు. మండలంలోని సారపాక గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి గా గ్రామసభలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభలో ప్రభుత్వం

2లో...

# కోస్టారికా నుంచి ప్రతీపైసా రాబట్టాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

అంశాలను చర్చిద్దాం. గత 30ఏళ్ళుగా కోస్టారికా వెరైటీని ఫెడరేషన్ దిగుమతి చేసుకుంటున్నదని, కానీ 2023-2024 ఆర్థిక సంవత్సరంలో తెచ్చుకున్న తంబా రకం మొక్కల ఎదుగుదల సక్రమంగా లేదంటూ టెక్నికల్ కన్‌సల్టెంట్ ఇచ్చిన నివేదిక మేరకు ఈ విషయాన్ని తాము (ఫెడరేషన్) అదే కోస్టారికాకు తెలియజేశామని ఇందులో పొందుపరిచారు. అంటే 30ఏళ్ల నమ్మకమైన సప్లయిర్ 2023-2024 కన్‌సైన్‌మెంట్‌లో మాత్రం ఇలా చేశారెందుతో తెలియదు. సరే మొక్కలు నిర్ణీత ప్రమాణాలకనుగుణంగా ఎదగని క్రమంలో, విషయాన్ని ఆ కన్‌సల్టెంట్ సలహా మేరకు కోస్టారికాకు తెలిపిన మీదట 10.08.2024 తేదీన కోస్టారికా ప్రతినిధులు రేగళ్ళపాడు మొక్కల్ని పరిశీలించి.,ఇందులో "జన్యుపర లోపాలేవీ లేవని" "శారీరక లోపాలు మాత్రమే నని" వారు అన్నారని ఈ రిజాయిండర్ చెప్పింది. ఈరెండు పదాలకూ తేడా ఏమిటో ఎండి మేడం ఇక్కడ వివరించలేదు. అంతేకాదు మరో నాల్గు నెల్లు వీటికి మాంచి పోషకాలిచ్చి పెంచమని కోస్టారికా ప్రతినిధులు ఆగష్టులో సలహా ఇచ్చారని అందులో చెప్పారు. అంటే అప్పటికి వాటి వయస్సు 16 నెల్లకు చేరుతుందన్నమాట. ఇక ఆ తరువాతి స్టెప్ ఏమిటో చెప్పారు. 12.08.2024 తేదీన ఆ కోస్టారికా ప్రతినిధులు హైద్రాబాద్ లో ఎండి తో జరిగిన సమావేశంలో "ఈసిఫార్సులుగురించి చర్చించారని" చెప్పారు. సిఫార్సులంటే బహుశా మరో నాల్గుమాసాల పెంపకం గురించన్నమాట. అంతేకాదు.,ఈ నాల్గు నెల్లు పెంచాక వాటి ఎదుగుదల్లోనిపురోగతి ప్రామాణికంగా ఇరువర్గాలకూ (అంటే కోస్టారికా-ఫెడరేషన్) ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుందామని అనుకున్నారట. అటు పిమ్మట కోస్టారికా సూచలన మేరకు ఈ నాల్గునెల్లు కమ్మని పోషకాలందించినా., ఎప్పటికప్పుడు వాటి ఎదుగుదలను రికార్డు చేసినా, అధికశాతం ఎలాంటి ప్రయోజనం లేదంటూ ఖమ్మం జిల్లా అధికారి, అలానే నర్సరీ నుండి( ఇది ఏస్థాయి అధికారో చెప్పలేదు) వచ్చిన రిపోర్టులమేరకు తాము (ఎండి) 29.11.2024 తేదీన కోస్టారికాకు విషయాన్ని తెలిపినట్లు ఇందులో చెప్పారు. ఇప్పటిదాకా వీళ్ళు చెప్పిన వివరాలను పరిశీలిస్తే దిగుమతిలో లోపమున్నట్లు ధృవపడుతున్నది. ఇంక తదుపరి వివరణలు చూద్దాం. టిజి ఆయిల్‌ఫెడ్‌కి సమాచారం ఇవ్వకుండానే 80వేల 300 మొక్కల్ని డిస్ట్రాయ్ చేసిన విషయాన్ని ఎండి పేరుతో విడుదలైన దీంట్లో ప్రస్తావించారు. జిల్లా అధికారి ఖమ్మం, నర్సరీ ఇంచార్జి, హార్టికల్చర్ అధికారుల సమక్షంలో ఈ ధ్వంసం జరిగిందన్నారు. తమకు తెలియజేయకుండా ఇలాంటి పని చేసినందుకు షోకాజ్ నోటీస్‌లు ఇచ్చామని, విచారణాధికారినీ నియమించి నివేదిక సమీకరిస్తున్నామని, వాటి నివేదికలు ఆధారంగా తగు చర్యలుంటాయని ముగించారు. ఐతే "మేనేజింగ్ డైరెక్టర్-టిజిఆయిల్‌ఫెడ్" అని ఇందులో రాశారు తప్ప, వారి సంతకం లేకపోవడం కొసమెరుపు.



# మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**


రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి మున్నేరు రిటైనింగ్ వాల్ కొరకు భూసేకరణ పురోగతి, జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. రోజువారి ఎంత మేరకు పని జరగాలో ప్రణాళిక చేసి, కార్యాచరణ చేయాలని, పనులు పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఏర్పాటు చేసుకొని, వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జూలై నెలలోపు ఎట్టి పరిస్దితులలోనూ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల మ్యాప్ లను పరిశీలించి, వరదలు వస్తే ఎంత మేరకు నీరు చేరుతుంది, అధికంగా ఫోర్స్ తో నీటి ప్రవాహం వచ్చినప్పుడు తట్టుకునేందుకు రిటైనింగ్ వాల్ లో నాణ్యత, నిర్మాణంలో ఉపయోగించే సిమెంట్, ఐరన్, కాంక్రీట్, మెటీరియల్, వాల్ క్యూరింగ్ విషయాలలో పాటించాల్సిన జాగ్రత్తలను కలెక్టర్ అధికారులకు, గుత్తేదారులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఎక్కువ మొత్తంలో వరద వచ్చిన సందర్భంలో కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా 3 లక్షల 50 వేల క్యూసెక్కుల ప్రవాహ సామర్థం అంచనాతో శాస్త్రీయంగా నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ ప్రకియ జరుగుతుందని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చేలా చర్యలు చేపట్టామని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి సేకరించాల్సిన ప్రైవేట్ భూముల యజమానులతో చర్చించి సదరు భూములను వెంటనే స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ యం. వెంకటేశ్వర్లు, ఇఇ అనన్య, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, ఆర్.ఐ. వహీద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండుపూటలా భగీరథ మంచినీళ్ళు అందించాలి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా రెండు పూటలా గ్రామస్తులకు మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందించాలని దుమ్ముగూడెం గ్రామస్తులు, పంచాయతీ కార్యదర్శి కిరణ్‌కుమార్‌కు శుక్రవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... అమ్మవారి జాతర సందర్భంగా గ్రామస్తుల బంధువులు, భక్తులు అధిక సంఖ్యలో రానున్నారని, వారి అవసరాల దృష్ట్యా రెండు పూటలా గ్రామంలో మంచినీటి సౌకర్యాన్ని పంచాయతీ అధికారులు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మడి రాజేష్, హుస్సేన్ అహ్మద్, సారేపల్లి త్రినాథ్, కర్రి రవీంద్రకుమార్, దల్లి వేణుబాబు, భూక్య బాలాజీ, బాబురావు పాల్గొన్నారు.

# మరోసారి ప్రజలను మోసం చేయబోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం -బీఆర్ఎస్



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుకోసమే మరోసారి తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేయబోతుందని, బీఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల కన్వీనర్, కో.కన్వీనర్‌లు కణితి రాముడు, ఎం.డీ.జానిపాషాలు ఎద్దేవా చేశారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ... స్థానిక సంస్థల ఎన్నికల కోసమే గృహ, రేషన్‌కార్డుల లబ్ధిదారుల ఎంపిక అంటూ ధరఖాస్తులు తీసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, అమలుకు నోచుకునే పథకాలు కావని, సాక్షాత్తు ఉప ముఖ్యమంత్రినే పత్రికా ముఖంగా చెపుతున్నారని, ఈ పథకాలను ఆశచూపి స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని, రానున్న సంస్థాగత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకు ప్రజలు తగిన బుద్ధి చెపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రేసులక్ష్మి, బొల్లి వెంకట్‌రావు పాల్గొన్నారు.

# పోరాటానికి బీసీ హక్కుల సాధన సమితి మద్దతు

**నడిగూడెం, జనవరి 24, ప్రభాతవార్త**

మాదిగల హక్కుల కొరకు మందకృష్ణ మాదిగన్న చేస్తున్న పోరాటానికి బీసీ హక్కుల సాధన సమితి తన సంపూర్ణ మద్దతును కొనసాగిస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. దశాబ్దాల తరబడి మాదిగల అణచి వేతకు, అన్యాయానికి గురవు తున్నారని గుర్తించిన సంఘం బీసీ హక్కుల సాధన సమితిఅని, మాదిగలకు రిజర్వేషన్లు కల్పించాలని సాక్షాత్తు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని అట్టి తీర్పును తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం కోసం తెలంగాణ అసెంబ్లీలో చట్టం చేయాలని, ఇది మాదిగ జాతి హక్కు అని, అట్టి హక్కులు హరించి వేసే హక్కు ఎవరికీ లేదని, మాదిగ జాతి హక్కులను కూడా భవిష్యత్తు కూడా హరించి వేసేందుకు కొన్నిశక్తులు ప్రయత్ని స్తూన్నా యని, ఇది బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలతో పాటు అగ్ర వర్ణాలు కూడా తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఏర్పడిందని, అగ్రవర్ణాలలోని రెడ్డి వర్గీయులు కూడా మాదిగ జాతికి మద్దతు ఇవ్వడాన్ని హర్షిస్తున్నామని, ఎవరో ఒక కులం వారు వ్యతిరేకించడంతో ప్రభుత్వం వెనక అడుగు వేయరాదని ఆయన హితవుపలికారుఎమ్మార్పీఎస్ వర్గీకరణ కోసం చేస్తున్న మూడు దశాబ్దాల పోరాటంలో సిపిఐ పార్టీతో పాటు బీసీ హక్కుల సాధన సమితి కూడా వారి వెంట ఉన్నదని ఆయన గుర్తు చేస్తూ భవిష్యత్తులో ఎమ్మార్పీఎస్ వెంట బీసీ హక్కుల సాధన సమితి ప్రయాణం చేస్తుందని ఆయన తెలిపారు.

# పేదల ప్రభుత్వంలో పేదలకేది న్యాయం

## ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ మహిళ అభిమాని

**అనంతగిరి జనవరి 24 ప్రభాత వార్త:** పేదల ప్రభుత్వంలో పేదలకి న్యాయం ఎక్కడ జరిగిందంటూ మహిళ కాంగ్రెస్ అభిమాని కాంగ్రెస్ పార్టీకి నమ్మి ఓటేస్తే నట్టేట ముంచారని మండల పరిధిలోని యసంతాపురం ఆవాస గ్రామమైన తెల్లబండ తండాకు చెందిన గుగులోతు సైది మీడియా ముందు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భం గా ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో భాగంగా వెలువరించిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తన పేరు లేకపోవడంతో ప్రభుత్వంపై స్థానిక కాంగ్రెస్ నాయకులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.పేదరికంలో నివసించేందుకు ఇల్లు లేక రేకుల షెడ్డులో రోజువారి కూలీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం,స్థానిక కాంగ్రెస్ నాయకులు కనికరించకపోవడం చాలా దారుణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీపై వీరాభిమానిగా మా కుటుంబం గత పది సంవత్సరాలుగా బిఆర్ ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి సంక్షేమానికి నోచుకోకుండా అనేక అవమానాలకు గురయ్యామనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తనకి న్యాయం జరుగుతుందని గంపెడా శలతో ఎదురుచూసిన నిరాశే ఎదురైందని ఆమె వాపోయారు. ప్రజాపాలన దరఖాస్తులు తనకు ఇందిరమ్మ ఇల్లు కావాలని దరఖాస్తు చేసుకొని ఆన్లైన్లో వచ్చినప్పటికీ కొందరు కావాలని తనకు ఇల్లు మంజూరు కాకుండా చేశారన్నారు.

# అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రవేశపెట్టిన పథకాలపై అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన అన్నారు. ప్రజలు ఎవరు కూడా ఆందోళ న చెందవద్దని, అధికారులు దృష్టికి సమస్యలు తీసుకొస్తే తప్పకుండా పరిష్కరిస్తారని ఆయన అన్నారు.బూర్గంపాడు మండలంలో శుక్రవారం జరిగిన గ్రామసభలు ప్రశాంతంగా ముగిశాయి. చివరి రోజు మండలంలోని నాగినేని ప్రోలు , బూర్గం పహాడ్ ప్రాంతాలలో గ్రామసభలు జరిగాయి. గ్రామస భల్లో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిర మ్మ ఆత్మీయ భరోసా పథకం, రైతు భరోసాల కోసం పెద్ద ఎత్తున లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకు న్నారు. బూర్గం పహాడ్, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం, సార పాక గ్రామ సభల్లో అర్హత పొందిన లబ్ధిదారుల లిస్టును ప్రకటించారు. అదేవిధంగా ఇంకా అర్హత ఉన్నా వారు కూడా సైతం దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు పేర్కొన్నారు. బూర్గం పాడు గ్రామస భలో బూర్గంపాడు తహశీల్దార్ ముజాహిద్, సా రపాక గ్రామసభలో ఎంపీడీవో జమలా రెడ్డి, నాగినేని ప్రోలు రెడ్డి పాలెంలో వ్యవసాయ అధి కారి శంకర్ ఆధ్వర్యం లో గ్రామసభలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సునీల్ శర్మ అధికారులు ,కార్యదర్శులు ,అన్ని శాఖల అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేయాలి





చుంచుపల్లి, జనవరి 24 - ప్రభాతవార్త: సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన ఉన్న డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కో ఆర్డినేషన్ సెంటర్ ను సందర్శించారు. ఇప్పటివరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన సైబర్ నేరాల వివరాలను అట్టి కేసుల పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లాలోని పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం పాటిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ అధికారులకు సూచించారు. కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు ఆ ప్రభుత్వం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్, ఎస్సైలు రవి, జుబేదా బేగం, సిబ్బంది పాల్గొన్నారు.

## చదువుకోవడం పిల్లల హక్కు..
## అంతర్జాతీయ బాలికల దినోత్సవం లో జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి.

. ఇల్లందు, జనవరి 24, ప్రభాతవార్త: ఐదు సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వయసు పిల్లలందరూ చదువుకోవడం, స్వేచ్ఛగా అభిప్రాయాలను వ్యక్తం చేయడం మీ హక్కుని మండల న్యాయ సేవా సమితి చైర్పర్సన్, జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. ఎస్టీ బాలికల హాస్టల్ లో శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె మాట్లాడారు. బాలికల శక్తి సమాజానికి వెన్నుముక లాంటిదని అన్నారు. తల్లిదండ్రుల నుండి దూరంగా హాస్టల్లో చదువుకుంటున్న మీరు విద్య, పౌష్టిక ఆహారాన్ని ఉపయోగించుకొని భవిష్యత్తులో మంచి ఉపాధి పొందే విధంగా కృషి చేయాలన్నారు. రేపటి సమాజ నిర్మాణ కర్తలు కూడా మీరేనని ఉద్బోధించారు. సమాజంలో సమానత్వానికి ఆడపిల్లల పాత్ర, హక్కులపై అవగాహన కల్పించడం ద్వారా బాలికల హక్కులు రక్షించబడతాయన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, బాలికలు కలిసి సమాజ అభివృద్ధికి సహకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. బాలికలు ముందుకు సాగేందుకు లభించిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆడపిల్లలు ధైర్యంగా తమ లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో ఉన్నత శిఖరాలు అధిరోహించినప్పుడే సమాజ అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందన్నారు. ఈ సదస్సులో ఉపాధ్యాయులు సునీత, రాధిక, శ్రీదేవి, ఇల్లందు బార్ అసోసియేషన్ సెక్రెటరీ కే. ఉమామహేశ్వరరావు, న్యాయవాది వీరేందర్, తదితరులు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

### సమస్యలు పరిష్కరించాలని డైరెక్టర్కు వినతి



పాల్వంచ టౌన్, జనవరి 24 - ప్రభాతవార్త: తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ కేటీపీఎస్ 5,6 వ దశలు, 7వ దశ బ్రాంచీల ఆధ్వర్యంలో కేటీపీఎస్ పరిశ్రమలకు వచ్చిన డైరెక్టర్ థర్మల్ బి.లక్ష్మయ్యను స్థానిక కేటీపీఎస్ అతిథి గృహంలో కలిసి తమ సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. జెన్కోలో పనిచేస్తున్న ఇంజనీర్లకు రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్ ఇవ్వాలని, 2012 బ్యాచ్ ఇంజనీర్లకు పోస్టింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని, కేటీపీఎస్లో నూతనంగా రెండు 800 మెగావాట్ల థర్మల్ స్టేషన్ నిర్మాణానికి శాంక్షన్ ఇవ్వాలని, రామగుండం థర్మల్ స్టేషన్లో 800 మెగావాట్ల కేంద్రాన్ని జెన్కో ద్వారానే నిర్మించాలని, 1999 నుంచి 2004 వరకు రిక్రూట్ అయిన ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు, యాస్మిన్, సంపత్, చంద్రశేఖర్, లక్ష్మీ, దివాకర్, రాజేష్, యాకూబ్, శ్రీకాంత్, మధుబాబు, మధుసూదన్, రామారావు, గణేష్, భాస్కర్, శ్రావణ్, వెంకట్రావ్లు పాల్గొన్నారు.

### ఆడబిడ్డల అండగా ప్రభుత్వం :ఎమ్మెల్యే కోరం



ఇల్లందు, జనవరి 24, ప్రభాత వార్త: రాష్ట్రంలోని ప్రతి పేదింటి ఆడబిడ్డలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. జెకె కాలనీలోని సిఈఆర్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన చెక్కులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆడబిడ్డలతో పాటుగా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. అంతకుముందు ఇల్లందు మండల, పట్టణానికి చెందిన 142 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ జానీ, తహసిల్దార్ కోట రవికుమార్, డిఎస్పి ఎన్. చంద్రబాను, సీఐ బత్తుల సత్యనారాయణ, పలువురు కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు.

## అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి



చండ్రుగొం డప్రభాతవార్త ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అర్హత కలిగిన వారందరికీ ఇవ్వాలని సిపిఎం మండల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం చండ్రుగొండ మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ సీనియర్ నాయకులు ఐలూరి రామిరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు ఇస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కి పని దినములతో సంబంధం లేకుండా ఉపాధి హామీ కూలీలందరికీ ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులలో జాబితాలో అర్హుల పేర్లు లేవని వెంటనే మళ్లీ సర్వే చేసి అర్హత కలిగిన వారందరికీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విడుదలవారీగా నిరసన కార్యక్రమాలు, ఎంపీడీవో కార్యాలయం ముట్టడి చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల ఆర్గనైజర్ పెద్దిని వేణు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, రామడుగు వెంకటాచారి, రాయి రాజా, ఎస్కె నాగుల్ మీరా, అయ్యన్నపాలెం గ్రామ శాఖ కార్యదర్శి చర్లపల్లి రాజా, కంభంపాటి కాంతారావు, పి వీరభద్రం, దాసరి సీతారాములు, బేతి వంశీకృష్ణ, దాసరి క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి భారీగా తరలి వెళ్లిన మైనార్టీలు



చండ్రుగొండ ప్రభాతవార్త అశ్వరావుపేట నియోజకవర్గం మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యద్ సర్దార్, సేవాదళ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి ఆధ్వర్యంలో శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముస్లిం మైనార్టీ యువకులతో కలిసి భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన ఏడాదిలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి అన్ని వర్గాల ప్రజల మన్ననలను అందుకోవటం జరిగిందన్నారు. అందులో భాగంగానే ఈనెల 26వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నాలుగు పథకాలను ఒకే విడతల్లో అమలు చేయబోతున్నారని. దీనిని జీర్ణించుకోలేకనే పలు పార్టీలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని. ప్రజలు ఎవరు అసత్య ప్రచారాలు నమ్మొద్దు అన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. జాబితాలో పేరు రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు నాసీర్, అజ్గర్, రంజాన్, హుస్సేన్, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

### పాల్వంచ సీఐగా సతీష్ బాధ్యతల స్వీకరణ

పాల్వంచ టౌన్, జనవరి 24 - ప్రభాతవార్త: పాల్వంచ సీఐగా కే.సతీష్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న వినయ్ కుమార్ను బదిలీ చేసి జిల్లా ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేశారు.. ఆయన స్థానంలో ఖమ్మంలో స్పెషల్ బ్రాంచ్ సీఐగా పనిచేస్తున్న సతీష్ను గురువారం రాత్రి బదిలీపై నియమించారు. శుక్రవారం ఆయన పాల్వంచకు చేరుకొని విధుల్లో చేరారు.. ఇక్కడ వినయ్ కుమార్ రెండేళ్ల పాటు పనిచేశారు.

## విద్యార్థినిలకు హక్కులపై అవగాహన కల్పించిన న్యాయమూర్తి శివనాయక్

భద్రాచలం, ప్రభాతవార్త : నేషనల్ గర్ల్ చైల్డ్ డే సందర్భంగా శుక్రవారం భద్రాచలం జుడీషియల్ మెజిస్ట్రేట్ శివ నాయక్ ప్రభుత్వ ట్రైబల్ ఆశ్రమ హాస్టల్ నందు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. న్యాయమూర్తి మాట్లాడుతూ .. చిన్నతనం నుంచి ఆడపిల్లలు చాలా ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎదుగుతూ టారని, ఈ తరుణంలో శారీరకంగా, మానసికంగా బలంగా ఉండాలని సూచించారు. చిన్నపిల్లలు, మహిళలపై జరిగే అకృత్యాలు గురించి వివరిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే మమ్మల్ని లేదా చైల్డ్ డెవలప్మెంట్ సొసైటీ, టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించాలని సూచించారు. అనంతరం వసతి గృహమును తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు సాధన పల్లి సతీష్, సంధ్య, వెంకటేశ్వర్లు, విద్యాధరి, చైల్డ్ డెవలప్మెంట్ సొసైటీ సిడిపిఓ జ్యోతి, రూప, మరియు పట్టణ సిఐ రమేష్ స్కూలు ప్రిన్సిపల్ పాల్గొన్నారు.




# 857 కంటి ఆపరేషన్లు నిర్వహించడం హర్షణీయం

**-స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం**

**-డిఎంఅండ్‌హెచ్‌వో డా. భాస్కర్ నాయక్,చీఫ్ మేనేజర్ ఎస్బీఐ ఆఫ్ ఇండియా మధుసూధనాశాస్త్రి**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం వారి అధ్వర్యంలో ఎస్ఆర్ వాసవి అసోసియేషన్ యుఎస్ఎల సహకారంతో మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన నేత్ర శస్త్ర చికిత్స శిబిరంలో 5వ బ్యాచ్లో భాగంగా శుక్రవారం కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం వరకు ఉచితంగా 700 మందికి కళ్ళజోళ్ళ పంపిణీ చేసి, సికింద్రాబాద్‌లోని పుష్పగిరి కంటి ఆసుపత్రిలో



సుమారు 857 మందికి కంటి ఆపరేషన్లు 21 బ్యాచ్లుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎం అండ్ హెచ్‌వో డా. భాస్కర్ నాయక్, చీఫ్ మేనేజర్ ఎస్బీఐ ఆఫ్ ఇండియా మధుసూదనాశాస్త్రిలు ముఖ్య అతిధులుగా, గౌరవ అతిధిగా డా. బాలాజీ లు పాల్గొని కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. అంధత్వ నివారణ కొరకు కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాడారు. వారికి కావలసిన పూర్తి సహకారం అందజేస్తామని తెలిపినారు. అనంతరం ప్రోగ్రాం ఛైర్మన్, డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ డా. ఎస్. ఎల్. కాంతారావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వారి అనుమతితో, ప్రాజెక్టు అధికారి ఐటిడిఎ భద్రాచలం బి. రాహుల్‌ల సహకారంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి సారథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామని, ఇప్పటి వరకు 857 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేశామని, మిగిలిన 2 శిబిరాలు ఈ నెల 28, 31వ తేదీల్లో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి. రాజారెడ్డి, వై. సూర్య నారాయణ, సీ. హెచ్. శ్రీనివాస్, డా. వై. భాను ప్రసాద్, డా. వి. కామేశ్వరరావు, ఆప్తల్మిక్ అధికారులు జి. సంజీవరావు, వి. శ్రీనివాసరెడ్డి, తిరుమలరావు, మారుతి కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**-మాజీ వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచల పట్టణంలో రేషన్ కార్డులు సొంత ఇల్లు లేక ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారని, ఏ ప్రభుత్వం వచ్చిన ఈ సమస్యలను పరిష్కారం చేయటంలో వైఫల్యం చెందుతున్నాయని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు విమర్శించారు. పట్టణంలో సొంత ఇంటి కోసం వేల సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయని ప్రజల కనీస అవసరాలు అయిన వాటిలో ఇల్లు అనేది ఎంతో ముఖ్యమైనదని కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగి అప్లై చేసిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. అంతేకాకుండా అర్హత కలిగి అప్లై చేసిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*




ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ (ఏఐసీడీ) ఏర్పడి 50 సంవత్సరాలు గోల్డెన్ జూబ్లీ చేసుకుంటున్న సందర్భంలోఅదేవిధంగా ఏఐసీడీ అధ్యక్షులు జే. ఎస్. షిండే 75 సంవత్సరాలు జన్మదిన వేడుకల పురస్కరించుకొని శుక్రవారం భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదానం భారతదేశం మొత్తం ఒకేరోజు అన్ని రాష్ట్రాల్లో, 760 జిల్లాలలో ఏఐసీడీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ తరుణంలో భద్రాచలం కెమిస్ట్ సభ్యులు ప్రభుత్వ ఏరియా వైద్యశాల నందు 30 మంది సభ్యులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిని పలువురు ప్రముఖులు అభినందించారు.

## క్షయ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భారతదేశంలో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంలో నిర్వహిస్తున్న 100 రోజుల ముమ్మర కృషి కార్యక్రమం నిక్షయ్ షివిర్‌లో భాగంగా శుక్రవారం భద్రాచలం కంబాలపాడు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ పరిధిలో గవర్నమెంట్ డిగ్రీ కళాశాల లో ప్రిన్సిపల్ డా. జాన్ మిల్టన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. క్షయ వ్యాధి నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలియజేశారు. అనంతరం డాక్టర్ పావని రెడ్డి, జిల్లా పీపీఎం ఏసీఎస్ఎం సమన్వయకర్త సోమయ్య మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు, నిర్ధారణ, టీపీటీ, పీఎంటీబీఎంబీఏ, డీబీటీ, ఎన్‌పివై, యూడీఎస్‌టీ, ఐజీఆర్ఏ టెస్టులు, నిక్షయవిర్ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యత యువత కు తెలియజేశారు. క్షయ వ్యాధి అనుమానితుల కు ఎక్రే పరీక్ష చేసి వారి వద్ద నుండి తెమడ శాంపిల్స్ సేకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జంతు శాస్త్ర విభాగం, భాగ్య యూనిట్, ఎన్ఎస్ఎస్ 1.2 విభాగ పీవోలు, విద్యార్థి, విద్యార్థులు, ఆధ్యాపక బృందం, ఎన్‌టీఈపీ కీ స్టాఫ్ పాల్గొన్నారు.




## పిడియస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయండి

**-ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీడీఎస్‌యూ ప్రచారం**

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*




ఫిబ్రవరి 4, 5వ తేదీల్లో భద్రాచలం పట్టణం బత్తుల నగర్(శుభం ఫంక్షన్ హాల్)లో జరిగే పిడియస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని పిడియస్‌యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ పిలుపునిచ్చారు. శుక్రవారం భద్రాచలం పట్టణం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పి డి యస్ యూ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. పి డి యస్ యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగేల శివ ప్రశాంత్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పృధ్వీ మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి, ఉపాధ్యాయుల సంక్షేమాలను పట్టించుకోకుండా ప్రవర్తిస్తున్నాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నూతన ఒరవడితో ముందుకు సాగడానికి ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం పి డి యస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో భవిష్యత్తు ఉద్యమ రూపకల్పనలు చేసి విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేష్, స్వాతి, జగదీష్, సతీష్, అస్మిత రూప, వినయ్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్‌జీవోస్ టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



టిఎన్జీవోస్ అధ్యక్ష కార్యదర్శులు డెక్క నరసింహారావు, గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో భద్రాచలం టిఎన్జిఎస్ టేబుల్ క్యాలెండర్‌ను శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అమర్నేని రామారావు, చైతన్య భార్గవ్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగస్తులు ఏ ప్రభుత్వ పాలనలో అయిన ప్రధాన భూమిక పోషిస్తారని, అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకి అందుబాటులో ఉంటూ జవాబిదారితనంతో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అహర్నిశలు కృషి చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరబాబు జిల్లా నాలుగో తరగతి సంఘం అధ్యక్షులు సాదిక్ పాషా, ట్రెజరర్ పడిగ నరసింహారావు, గాంధీ, కృష్ణ, లింగమూర్తి, మబ్బు ప్రసాద్, శ్రీనివాస్ ,కిరణ్ ,సోమయ్య ,ఉష ,అంజిబాబు, హరి, బ్రహ్మారావు, బాలకృష్ణ, వెంకటరమణ, రామకృష్ణ ,వెంకటేష్, తదితర డిపార్ట్మెంట్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## 82 కేజీల గంజాయి పట్టివేత

**-కారుతోపాటు ఇద్దరి వ్యక్తుల అరెస్టు**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



ఇటీవల కాలంలో ఎక్సైజ్, ఎన్ఫోర్స్‌మెంట్, పోలీసులు, ఎస్ఓటీ అనేక రకాల విభాగాలు గంజాయిని అక్రమ రవాణ ను అడ్డుకుంటున్నారు. అయినా గంజాయి అక్రమార్కులు శతకోటి ఉపాయాలకు అనంతకోటి మార్గాలు అన్నట్లుగా గంజాయిని అక్రమ రవాణకు శ్రీకారం చుడుతూ ఎక్సైజ్ పోలీసులకుపట్టుబ డుతున్నారు. శుక్రవారం ఒరిస్సా నుంచి కేరళకు కారులో అక్రమంగా తరలివెలుతున్న గంజాయిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. ఒరిస్సాలోని మల్కాన్‌గిరి జి ల్లా నుంచి కేరళకు అక్రమంగాతరలివెలుతున్న గంజాయిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ టీం భద్రాచలం కూనవరం రోడ్డు ఆర్టీఓ చెక్‌పోస్టు వద్ద పట్టుకున్నారు. కారులో చూస్తే మాత్రం ఎక్కడ గంజాయి కనిపించదు. కాని కారు బ్యాక్ సీట్ల వెనుక ప్రత్యేకమైన అరను తయారు చేసి అందులో ప్లాస్టిక్ కవర్లో ప్యాక్ చేసిన తీసుక వెలుతున్నారు. ఈ విషయాన్ని పసిగట్టిన ఎన్ ఫోర్స్ టీమ్ సీఐ సుంకరి రమేష్ టీం పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించి గంజాయి ప్యాకెట్లను బయటకు తీశారు. వాటిని తూకం వేయగా 82 కేజీలుగా ఉంది. కారుతోపాటు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని తీసుకువెలుతున్న కొట్టపంజు బ కోర్డీన్, అబ్దుల్ నిజాద్ అనే వ్యక్తులను అరెస్టు చేశారు. కేసును భద్రాచలం ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. పట్టుకున్న కారు, రెండు సెల్ ఫోన్లు, గంజాయి మార్కెట్ విలువ రూ. కోటి ఉంటుందని అంచనా వేశారు. గంజాయిని పట్టుకున్న టీంలో హెడ్‌కానిస్టేబుల్ బాలు, కానిస్టేబుళ్లు సుధీర్, వెంకట్, హరిష్, విజయ్‌లు ఉన్నారు. గంజాయిని పట్టుకున్న టీమ్‌ను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ ౖడెరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి, ఖమ్మం అసిస్టెంట్ కమిషనర్ గణేష్ అభినందించారు.

## గృహహింస చట్టం కింద వ్యక్తికి ఆరు నెలల జైలుశిక్ష

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం జ్యుడీషియల్ కోర్టు ఒక వ్యక్తికి ఆరు నెలలు జైలు శిక్ష మరియు ఒక వెయ్యి రూపాయలు జరిమానా విధించింది. వివరాల్లోకి వెళితే బూర్గంపాడు పోలీస్ స్టేషన్ నందు గృహింస చట్టం కింద కేసు నమోదు అవ్వగా, పోలీసులు ఆ కేసును భద్రాచలం జ్యుడీషియల్ కోర్ట్ నందు చార్జ్ షీట్ వేయగా కోర్టు నందు సీసీ నెంబర్ 384 / 2017 గా కేసు నడుస్తుంది. ఈ తరుణంలో శుక్రవారం న్యాయమూర్తి వి. శివ నాయక్ తీర్పును వెలువరించారు. ఇందులో ముద్దాయి వడ్డకొండ సాంబశివరావు అలియాస్ వంశీకి ఆరు నెలలు జైలు శిక్ష,రూ.1000ల జరిమానా విధించారు. ఈ కేసులో కంప్లైంట్ తరఫున గవర్నమెంట్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసరావు మరియు కోర్టు కానిస్టేబుల్ బాబు ఉన్నారు.

# అర్హత ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్లు రాకుంటే పోరాటం తప్పదు



**కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త:** పట్టాల తో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఇండ్లకు అర్హతున్న వారందరికీ ఐదు లక్షలు ఇవ్వాలని సీపీఎం నేతలు డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 25,26 వార్డులో అధికారులను వారు నిలదీశారు. స్థానిక 25,26 వ వార్డులో ప్రారంభమైన ఇందిరమ్మ ఇల్లు ప్రజలకు కేటాయింపుల అవకతవకలు జరిగాయని ఉన్నవారికి ఇల్లు వచ్చాయని లేనివారికి అర్హత ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని వెంటనే విచారణ జరిపి అర్హులైన వారికి కేటాయించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ అధికారులను డిమాండ్ చేశారు. పేద ప్రజలు అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకున్న సంక్షేమ పథకాలు వారికి దక్కుతాయన్న ఆశతో వేయికళ్లతో ఎదురుచూస్తున్న ఇందిరమ్మ సభలో అర్హులైన పేదలకు నిరాశ మిగిలిందని అక్రమాలు చోటు చేసుకున్న నేపథ్యంలో విచారణ చేపట్టాలని భూక్యా రమేష్ ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇల్లు కేటాయింపులో పారదర్శకత లోపించిందని ,అర్హులైన వారికి కాకుండా అనర్హులకు కూడా ఇందిరమ ఇండ్లు మంజూరు అయ్యాయని ,అర్హత కలిగిన వారికి రేషన్ కార్డులు రాలేదని, రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు కాలేదని, ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తు చేసుకోవాలంటే రిజిస్ట్రేషన్ పట్టా ఉండాలని, పట్టా లేకుంటే ఇందిరమ్మ ఇండ్లు రాదని, అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని వాటికి సరైన సమాధానం ఇవ్వలేక అధికారుల వద్ద స్పష్టత లేకపోవడం వల్ల ఇందిరమ్మ సభ అంతా గందరగోళంగా మారి స్పష్టత లోపించిందని భూక్య రమేష్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు ఎన్ ఎస్ రాజు , గూగుల్ చక్రం, విజయ్ మోహన్, హరి, గిరి ప్రసాద్, బన్సీలాల్, సునీల్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు

# జీఎం కార్యాలయంలో ఆరోగ్య అవగాహన సదస్సు



**రుద్రంపూర్, జనవరి 24 - ప్రభాతవార్త:** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో హెల్త్ ఎవర్నెస్ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. సింగరేణి మెడికల్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం.షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ ఎం. పరశురాములు సమక్షంలో శుక్రవారం డాక్టర్ డి. లలిత, హెల్త్ ఆఫీసర్, మెయిన్ హాస్పిటల్‌తో ఆరోగ్యంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా రుద్రంపూర్ డిస్పెన్సరిలో బయో మెడికల్ వేస్టేజ్ పై మెడికల్ సిబ్బందికి అవగాహన సదస్సును డాక్టర్ నిర్వహించి అనంతరం కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయం సిబ్బంది కోసం రోడ్డు భద్రత అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం గారు మాట్లాడుతూ సింగరేణి హెల్త్ క్యాలెండర్ లో భాగంగా ఈ జనవరి నెలలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు మరియు బయో మెడికల్ వేస్టేజ్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు తప్పక శిరస్త్రాణం (హెల్మెట్) ధరించి ప్రయాణించాలని అలాగే కార్ లో ప్రయాణించేటప్పుడు తప్పక సీట్ బెల్ట్ పెట్టుకుని ప్రయాణించాలని తద్వారా ప్రయాణం చేసేవారు సురక్షితంగా ప్రయాణం చేయవచ్చని అలాగే వాహనాలపై అధిక వేగంగా ప్రయాణం చేయకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి, ఎజిఎం (ఎఫ్ ఎ) కే. హనా సుమలత, డిజిఎం (పర్సనల్) బి.శివ కేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహన్, ఏరియా రక్షణ అధికారి ఎం.వెంకటేశ్వర రావు, డాక్టర్ ఎం.పరశురాములు, మెడికల్ సూపర్డెంట్, డాక్టర్ డి.లలిత, హెల్త్ ఆఫీసర్, ఏం మురళి, సీనియర్ పిఓ, నాగభూషణం ఎస్ఈ (ఐఈడి), జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

---

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ట్రేడ్స్‌మెన్ సమావేశం

**- నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక**



**రుద్రంపూర్, జనవరి 24 - ప్రభాతవార్త:** రుద్రంపూర్‌లోని సీపీఐ పార్టీ కార్యాలయంలో కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ నాయకత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రేడ్స్ మెన్ ల సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరాస్వామి, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు హాజరు కాగా ట్రేడ్స్ మెన్ బాధ్యులు కుర్రు రమేష్ ఆద్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ ట్రేడ్స్ మెన్ నాయకులు సాంబమూర్తి అధ్యక్షత వహించగా 5షాఫ్ట్ , జి కే ఓ సి,వర్క్ షాప్ ట్రేడ్స్ మెన్ కార్మికులు పలు సమస్యలను యూనియన్ నాయకులకు తెలిపి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమం లో టెక్నీషియన్ కార్మికులు మాట్లాడుతూ ప్రధానంగా డిప్యూటేషన్ లలో 5షాఫ్ట్ సీనియర్ కార్మికులకు అన్యాయం జరుగుతుందని జూనియర్ కార్మికులను సర్ఫేస్ డిపార్టుమెంటు లకు పంపిస్తూ సీనియర్ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ప్రమోషన్ పాలసీ కొరకు సుధీర్ఘ కాలం వేచి చూస్తున్నామని కేడర్ స్కీమ్ సవరించి అయిదు సంవత్సరాలకు వర్తింపజేయాలని, మెడికల్ అన్ ఫిట్ అవుతే సూటబుల్ జాబ్ ఇవ్వాలని, టెక్నీషియన్ కార్మికులకు ఆధునిక రక్షణ పరికరాలు పనిముట్లు ఇవ్వాలని, టెక్నిషియన్ కార్మికుల ఖాళీలు భర్తీ చేయాలని, అనారోగ్యం బారిన పడిన టెక్నీషియన్ ల మీద పని ఒత్తిడి సరికాదని, బాయిల మీద, డిపార్టుమెంటు ల మీద టెక్నీషియన్ లకు సరైన సౌకర్యాలు లేవని తదితర సమస్యల పరిష్కారం కొరకు అభ్యర్థించారు. ఈ సమస్యలను త్వరలో జరిగే స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో యాజమాన్యం తో మాట్లాడి టెక్నీషియన్ ల సమస్యలు తీరుస్తామని కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వట్టికొండ మల్లికార్జున్ తెలిపారు.

ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ ట్రేడ్స్ మెన్ కమిటీ సభ్యులను ఎన్నోకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా సాంబమూర్తి, అధ్యక్షులుగా హీరలాళ్, బ్రాంచ్ కార్యదర్శి గా కుర్రు రమేష్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి గా మధు కృష్ణ, బి శ్రీనివాస రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు గా బండి వెంకట రమణ,గోపీనాథ్,భూపతి శ్రీను,సురేష్ బాబు, కోశాధికారిగా సోల నాగేశ్వర్ రావు లు కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ బేరర్ లు సంధేబోయిన శ్రీనివాస్, హీరాలాల్,బండారి మల్లయ్య, ఆర్ సి హెచ్ పీ పిట్ సహాయ కార్యదర్శి సురేందర్, 5షాఫ్ట్ సహాయ కార్యదర్శి సాయి పవన్, సీనియర్ కార్మికులు వెంకటరమణ, చావా వెంకటేశ్వర్లు, సురేష్,ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, వెల్డర్ లు బి వి రమణ,ఇర్ప కృష్ణ,సాయి,సుభాష్,సాయి పవన్, ఎన్.సతీశ బాబు ,రామకృష్ణ ,ఎస్.భాస్కర్ ,సోమేశ్వరావ్ ,విజయ్ , సుమంత్,మల్లేష్, సందీప్,గోపి , నవీన్, వేణు,సురేష్,రమేష్, నాగరాజుచారి,పవన్,రాకేష్,వినోద్ పి.సతీష్ లతో పాటు సుమారు యాభై మంది టెక్నీషియన్ లు పాల్గొన్నారు.

# గని మేనేజర్‌ను కలిసిన రజాక్

**రుద్రంపూర్, జనవరి 24 - ప్రభాతవార్త:** కార్మిక సమస్యలపై పీవీకే 5 గని మేనేజర్‌ని ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ కలిశారు. ఈ సందర్భంగా పీవీకే 5గని మేనేజర్ శ్యాం ప్రసాద్ ను కలసి కార్మిక సమస్యలు చర్చిండం జరిగినది. మహిళా ఉద్యోగులకు రెస్ట్ షెల్టర్ లను త్వరగా పూర్తి చేసి వారికీ అందుబాటులోకి తేవాలని అదేవిదంగా మైనింగ్ స్టాఫ్ సమస్యలను మేనేజర్ గారి దృష్టికి తీసుకురావడం జరిగినది. మహిళా ఉద్యోగుల రెస్ట్ షెల్టర్ లను త్వరలో ఏర్పాటు చేస్తామని, మైనింగ్ స్టాఫ్ సమస్యలను కూడా తప్పకుండ పరిస్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు. ఎండీ రజాక్ వైస్ ప్రెసిడెంట్,పిట్ సెక్రటరీ చిలక రాజయ్య,



సెంట్రల్ కమిటీ మెంబెర్ సకినాల సమ్మయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జి. నవీన్,అసిస్టెంట్ పిట్ సెక్రటరీ వల్లాల సంబమూర్తి, సేఫ్టీ కమిటీ మెంబెర్స్ కొమ్ము సాంబయ్య,బండి సాయి.రామస్వామి,శంకర్, విజయ్,పృద్వి. తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# మొక్కల రాజశేఖర్‌ను అభినందించిన కలెక్టర్



**కొత్తగూడెం టౌన్, జనవరి 24 - ప్రభాతవార్త:** భారత దేశ వ్యాప్తంగా వివిధ రంగాల్లో స్వచ్ఛందంగా వినూత్న సేవలు చేస్తున్న వారిని గుర్తించి మన్ కీ బాత్ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు, అభినందనలు అందుకున్నవారికి , మన్ కీ బాత్ కార్యక్రమం 10 సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా ఈ నెల 26వ తేదీన ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే వేడుక తిలకించడానికి, భారత ప్రభుత్వం ప్రసార భారతి వారి నుండి ఆహ్వానం అందింది. ఆహ్వానం అందిన వారిలో మన భద్రాద్రి కొత్తగూడెం నివాసి సింగరేణియన్ ప్రకృతి ప్రేమికుడు కొట్టూరు నుర్వి రాజశేఖర్ కు, తన భార్య కొట్టూరు కల్పన, తన కుమార్తె కొట్టూరు గాయత్రికి ఆహ్వానం వచ్చింది. ఈ సందర్భంగా కలెక్టర్ తన కార్యాలయంలో రాజశేఖర్‌ను అభినందించారు. ఇటువంటి గొప్ప అరుదైన అవకాశం నిస్వార్ధంగా వినూత్నంగా ప్రకృతి సేవలు చేస్తున్న మన మొక్కల రాజశేఖర్ కు రావడం పట్ల భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ బి రోహిత్ రాజు సింగరేణి కార్పొరేట్ సెంట్రల్ వర్క్ షాప్ జిఎం దామోదర్, సింగరేణి ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజీవ్ కుమార్, లు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ పనులు తక్షణమే పూర్తి చేయాలి: కొదమసింహం



**కొత్తగూడెం టౌన్, జనవరి 24 - ప్రభాతవార్త:** భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ పునరుద్ధరిస్తామని కేంద్ర ప్రభుత్వం సాహ్రదయంతో మంజూరు చేయగా ఆదికారులు మంజూరు అయిన బడ్జెట్‌ను సకాలంలో పూర్తి చేయటం లేదు. ఈ సంవత్సరం మార్చి నెల లోపు పనులు పూర్తి కాకపోతే మల్లి కోత్త బడ్జెట్ కోసం ఎదురు చూడాల్సి వస్తుంది. ఆదికారుల తప్పిదం వల్ల ప్రజల ముందు కేంధ్ర ప్రభుత్వం బదనం అవుతున్నాది. బ్రహ్మాండంగా పావు చేస్తామని చెప్పి కేంద్ర ప్రభుత్వం లక్షల కొద్ది డబ్బు మంజూరు చేసినా కూడా అధికారులు పట్టించుకోకుండా నడిపిస్తున్నారు. నవంబర్ 2022 లో మొదలైంది ఈవర్క్ రిపేరింగ్ మొదలుపెట్టారు కానీ ఈరోజు వరకు కూడా ఎక్కడ భద్రాచలం రోడ్డు అధికారులను ఆఫీసులో కలవాలని వస్తే ముందుగా చెప్పిన కూడా వారి ఇంటర్వ్యూ ఎవరు పట్టించుకోరు పనులమీద అజాగ్రత్త రైల్వే ఆదికారి గారికి రైల్వే శాఖ సెక్రెటరీ గారికి సీఎం గారికి ఫిర్యాదు ఇచ్చినము. వ్రద్దులు ప్రయాణికులు యాత్రికులు అందరూ కూడా లోపలికి పోవాలంటే రాల్లు రప్పలు అడ్డు ఉన్నాయి.లోపల కూర్చోవటానీకి కూడా గదులు లేవు కాబట్టి ఇది చాలా అంగీకరించే విషయం కాదు దీనిమీద మేము అధికారుల మీద మేము తప్పనిసరిగా మరి రిపోర్ట్ ఇవ్వాల్సి వస్తుంది.రోజురోజుకీ కూడా యాత్రికులు వచ్చేవాళ్ళు పోయేవాల్లు తిరుగుతున్నవారు బయట లైటింగ్ సక్రమంగా లేదు ఇదంతా కూడా అధికారుల నిర్లక్ష్యం లోపం కేంద్ర ప్రభుత్వాన్ని అవమానించడంగా భావిస్తున్నాము.భవదీయుడు కోధమ సింహం పాండురంగచార్యులు భద్రాచలం రోడ్డు కొవ్వూరు రైల్వే లైన్ సాధన కమిటీ కన్వీనర్, మాజీ ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షుడు.ఈ కార్యక్రమంలో కే రాజయ్య, బిఎస్ఎన్ఎల్ మాజీ అధికారి, కోండి గణేష్, దివ్య ట్రేడ్స్ రమణ,ఆర్యవైశ్య సంఘ కార్యవర్గ సభ్యులు కూర ప్రసాద్ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి మైనార్టీలు కొండంత అండ



లక్ష్మీదేవిపల్లి, జనవరి 24 - ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీకి కొండంత అండగా వున్నారని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం కార్యాలయాన్ని శుక్రవారం పారంభించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య జిల్లా కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పొదెం తోపాటు కొత్వాల పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల అభివృధే ధ్యేయంగా పాలనా సాగిస్తున్నదని అన్నారు. ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం అనేక పథకాలు చేస్తున్నదని కొత్వాల తెలిపారు. పొదెం వీరయ్యను సన్మానించిన కొత్వా లఈ సందర్భంగా కొత్వాల తోపాటు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో మైనారిటీ జిల్లా అధ్యక్షులు మహమూద్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు కంచర్ల చంద్రశేఖర్, తోట దేవీప్రసన్న, నాగా సీతారాములు, నయీమ్ ఖురేషి, యర్రంశెట్టి ముత్తయ్య, కోండం వెంకన్న, మోతుకూరి ధర్మారావు, చాంద్ పాషా, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, ఉండేటి శాంతివర్ధన్, గౌస్ పాషా, కరీం పాషా, తదితరులు పాల్గొన్నారు.

### ముస్లీం మైనార్టీ విభాగం జిల్లా కార్యాలయం ప్రారంభం



లక్ష్మీదేవిపల్లి, జనవరి 24 - ప్రభాతవార్త:

మండల కేంద్రమైన లక్ష్మీదేవిపల్లిలో ముస్లిం మైనారిటీ విభాగం జిల్లా కార్యాలయ భవనంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధిసంస్థ చైర్మన్, భద్రాద్రిజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ దేశంలో ముస్లిముల సంక్షేమం, అభివృద్ధి, హక్కులకోసం చిత్తశుద్ధితో పాటుపడేది కేవలం కాంగ్రెస్ పార్టీ అని, పేదలు, బడుగులు, బలహీనులు, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీలను కన్నబిడ్డల్లా కాపాడుకుంటుందని, దేశంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వములో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని రాబోయే రోజుల్లో మతోన్మాద బీజేపీ మోడీ ప్రభుత్వాన్ని గద్దెదింపి రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా మనదేశంలో జీఎస్టీ లేని అభివృద్ధిని సాధిస్తుందని, రాష్ట్రంలో రేవంత్ రెడ్డిగారి ప్రజాపాలన ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు, అందరికీ ఉచిత కరెంటు, రైతులకు ఆత్మీయ భరోసా, రైతు బోనస్, రైతు భీమా, అందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, మహాలక్ష్మి పథకం వంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో స్పీడుతో దూసుకెళ్తుందని అన్నారు. అదేవిధంగా ఉమ్మడిఖమ్మంజిల్లా అభిమాననాయకులు, తెలంగాణరాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వములో నూతన రెవిన్యూ చట్టం భూ భారతి అమలులోకి వచ్చిన తరువాత రాష్ట్రంలోని అన్ని రకాల భూమి సమస్యలు తొలగిపోతాయని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు, మహమ్మద్ ఖాన్, పీసీసీ సభ్యులు ధర్మారావు, నాగ సీతారాములు, మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, డీసీఎంఎ చైర్మన్ కొత్వాల్ శ్రీనివాసరావు, డిసిసిబి చైర్మన్ సుజాతనగర్ హనుమంతరావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చింత్రాల రవికుమార్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు, నరసింహారావు, మహిళా సెల్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్, జిల్లా మైనార్టీ కార్యదర్శి గౌస్ పాషా, ఉపాధ్యక్షుడు కరీం పాషా, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు గౌస్ బాష, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, ఇల్లందు పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## ఘనంగా జాన్ పాడు సైదులు జయంతి



జూలూరుపాడు, జనవరి 24 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని మాచినేనిపేటతండా గ్రామ ప్రజలు తరతరాలుగా జేత్యా తండలో జానపాడు సైదులు జయంతినీ వారసత్వంగా జరుపుకుంటారు ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం జయంతి ని ప్రతి సంవత్సరం కుటుంబ సభ్యులతో డప్పు వాయిద్యాలతో ఆనందోత్సాహాల మధ్యజరుపుకోవడం జరుగుతుంది. జానపాడు సైదులు దేవుడు ఆశీస్సులు ఆ గ్రామ ప్రజలకు ఉంటాయని వారికి నమ్మకం. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శంకర్ నాయక్, సేవియా నాయక్, బద్దు నాయక్, నాగేశ్వరావు నాయక్, సైదులు నాయక్, జాను నాయక్, ప్రేమ్ నాయక్, నరసింహ నాయక్ రాహుల్ నాయక్ లు పాల్గొన్నారు .

## అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు మంజూరు చేయాలి: చిలుకూరి రమేష్



జూలూరుపాడు, జనవరి 24 - ప్రభాతవార్త:

అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాలు మంజూరు చేయాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ అన్నారు. శుక్రవారం ఇక్కడ జరిగిన బిజెపి మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పేదలకు ఇల్లు లేక ఎన్నో సంవత్సరాల నుంచి ఇబ్బంది పడుతు అద్దెకుంటున్నార అని. కొంతమంది ఉమ్మడి కుటుంబంలో ఉంటున్నారని ఇంటి స్థలం ఉండి అద్దెకు స్లాబ్ ఉన్న ఇంట్లో అద్దెకు ఉంటే వారికి అర్హత లేదని చెప్పటం నిజంగా సిగ్గు చేటన్నారు. గ్రామాల్లో వ్యవసాయ కూలీలు వందల సంఖ్యలో ఉంటే గ్రామానికి పదుల సంఖ్యలో కూలీలకు మాత్రమే 12 వేల రూపాయలు ఇస్తామంటున్నారని రేషన్ కార్డులు అర్హత ఉన్న అందరికీ ఇవ్వకుండా కొంతమందికి మాత్రమే మంజూరు చేశా అని ఆయన పేర్కొన్నారు. రైతులకు రైతు భరోసా ఖరీఫ్ కు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిం దని ఆరోపించారు కేంద్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలు అందరూకు ఇల్లు మంజూరు చేయండి మా వాటా డబ్బులు ఇస్తాము అని ఎన్నిసార్లు చెప్పినా గత ప్రభుత్వం పట్టించుకో లేదని ఇప్పుడైనా సరే రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికి ఇల్లు మంజూరు చేయాలన్నారు. రైతులకు రుణమాఫీ 50 శాతం కూడా మాఫీ కాలే దని మహిళలకు 2500 రూపాయలు పెన్షన్ ఇస్తామని వృద్ధులకు 4000 పెన్షన్ ఇస్తామని చెప్పి ఎన్నికల్లో మాయమాటలు చెప్పి మోసం చేసి గెలుపొంది, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పేద ప్రజలను ఇబ్బందికి గురి చేస్తున్న దని పేర్కొన్నారు గ్రామసభల్లో పేదలు ఇల్లు రాక కంటతడి పెట్టారని ఇప్పటికైనా. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలను కూడా వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, జిల్లా నాయకులు తెల్లం నరసింహారావు, బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్, గోపాల్ రావు, వెంకటేశ్వర్లు వందనపు సుబ్బు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ ఫైనల్ అడ్మిషన్స్ గడువు 29 వరకు పొడగింపు

పాల్వంచ టౌన్, జనవరి 24 - ప్రభాతవార్త:

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యం లో నిర్వహించే ఓపెన్ టెన్త్,ఇంటర్ 202425 ఫైనల్ అడ్మిషన్స్ గడువు జనవరి 29వ తేదీ వరకు పొడిగించబడినట్లు మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ ఏ. ఐ కోఆర్డినేటర్ జి. భాస్కరరావు శుక్రవారం తెలియజేసినారు. అడ్మిషన్స్ పొందుటకు ఇదే చివరి అవకాశమని, ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశ మును సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. ఏప్రిల్ చివరి వారం నుండి నిర్వహించబడే వార్షిక పరీక్షలకు తమ సెంటర్ నందు ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం పి సి పి క్లాసులు నిర్వహించ బడుతున్నాయన్నారు.




### పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## ఎంపీ వద్దిరాజును సన్మానించిన కాపు దంపతులు



కొత్తగూడెం టౌన్, జనవరి 24 - ప్రభాతవార్త:

రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ దంపతులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఖమ్మంలోని ఎంపీ నివాసమునకు వెళ్లి పుట్టినరోజు శుభాకాంక్షలు శాలువ కప్పి సన్మానించారు. వార్డు కౌన్సిలర్ వేముల ప్రసాద్ బాబు,బండారి రుక్మంగాధర్ రావు, బిఆర్ఎస్ నాయకులు రాంకుమార్, మొయినుద్దీన్,షరీఫ్, షమ్మి,సబ్బని శ్రీను, పెంట్రాజ్, రమేష్, పప్పు, సూరజ్,మజీద్ నగేష్, గౌస్, సురేందర్ తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ఆర్టీసీ డ్రైవర్లకు సిపిఆర్ పై శిక్షణ





కొత్తగూడెం టౌన్, జనవరి 24 - ప్రభాతవార్త:

జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాలు డ్రైవర్స్ డే సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ ఆదేశానుసారం శుక్రవారం కొత్తగూడెం ఆర్టిసి బస్సు డిపోలో డ్రైవర్స్లకు, సిబ్బందులకు సిపిఆర్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ స్పందన మాట్లాడుతూ... సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవడం తప్పనిసరి ఏ వ్యక్తి యొక్క గుండె కొట్టుకోవడం స్తంభించినప్పుడు లేదా ఊపిరితిత్తులు శ్వాస తీసుకోని స్థితిలో ఉన్ననప్పుడు వెంటనే ఆ చర్యల పునరుద్ధరణకు చేయు అత్యవసర ప్రక్రియ. గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు చేసే అత్యవసర ప్రాణాలను రక్షించే విధానం. గుండెపోటు బారిన పడిన వ్యక్తులను ప్రాణాపాయ స్థితి నుంచి దిశిలి చేయడం వల్ల ఏ విధంగా కాపాడవచ్చునని వివరించి అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజశ్రీ డాక్టర్ రాకేష్ డాక్టర్ శివకుమార్ పాల్గొన్నారు.

## మైలారంలో సురక్షిత మంచినీటి కేంద్రం ఏర్పాటు

లక్ష్మీదేవిపల్లి, జనవరి 24 - ప్రభాతవార్త:

నవ లిమిటెడ్, పాల్వంచ సహాకారంతో సురక్షిత మంచినీటి కేంద్రాన్ని మండలంలోని మైలారం గ్రామంలో ఏర్పాటు చేశారు. పాల్వంచ నవ లిమిటెడ్ సామాజిక బాధ్యత కార్యక్రమాలలో భాగంగా మైలారం ఏర్పాటు చేసిన 26వ సురక్షిత మంచినీటి కేంద్రాన్ని శుక్రవారం ఆర్డీవో డి.మధు ి ప్రారంభించారు. మైలారం గ్రామస్థులు సురక్షిత మంచినీటి కేంద్రం కోసం తీర్మానం చేసుకొని నవ లిమిటెడ్ యాజమాన్యాన్ని సంప్రదించడం జరిగింది. వారు వెంటనే ఈ సురక్షిత మంచినీటి కేంద్రాం నిర్మాణం చేపట్టి, నేడు మైలారం పంచాయతీకి అప్పగించడం జరిగిందని తెలిపారు. ఆర్డీవో మాట్లాడుతూ... కలుషిత మంచినీటి వలన వచ్చే రోగాలను ఆదిగమించడానికి ఈ సురక్షిత మంచినీటి కెంద్రం ఉపయోగపడుతుందని గ్రామములో ప్రజలు అందరూ ఈ సధవకాశన్ని ఉపయోగిచుకోవాలని కోరారు. అలాగే నవ లిమిటెడ్ చేస్తున్న వివిధ సంఘ సేవా కార్యక్రమాలను కొనియాడాడం జరిగింది. జనరల్ మేనేజర్ సి. యస్. ఆర్. ఎం. జి. ఎం. ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యం, విద్య, జీవనోపాదుల కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో , వి. ఖాదారేంద్ర బాబు ఎన్. సత్యనారాయణ , పాల్గొన్నారు.

# మా కూతుర్ని ప్రేమ పేరుతో వంచించి మోసగించాడు

**ఆడపిల్లలు తల్లిదండ్రుల కు విలువ ఇవ్వండి**

**మృతురాలు ప్రేజా తల్లిదండ్రుల ఆవేదన**

*మధిర జనవరి 23 ప్రభాతవార్త*

ఐదేళ్ల క్రితం బీటెక్ గోల్డ్ మెడలిస్ట్ అయిన మా కూతుర్ని ప్రేమ పేరుతో వంచించి మోసగించాడని నిదానపురం లో ఆత్మహత్య చేసుకున్న ప్రేజ అలియాస్ మోనిక తల్లిదండ్రులు ఆవేదన తో కన్నీటి పర్యంతమయ్యారు. తమ కూతురు తన ఇరువురు పిల్లలతో సహా ఆత్మహత్య చేసుకున్నదన్న విషయాన్ని తెలుసుకున్న మృతురాలు తల్లిదండ్రులు బంధువులు కుటుంబ సభ్యులు శుక్రవారం నిదానపురం గ్రామానికి చేరుకొని కడసారి విగతజీవిగా ఉన్న కూతురిని, ఆమె పిల్లలను చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు. అనంతరం గ్రామస్తుల సమక్షంలో తల్లిదండ్రులు లక్ష్మి భూషణం లతో పాటు బంధువులు మీడియా తో మాట్లాడుతూ తమ కూతురు బీటెక్ గోల్డ్ మెడలిస్ట్ అని, ఎంటెక్ విద్యను అభ్యసిస్తున్న క్రమంలో ఫోను ద్వారా పరిచయం చేసుకున్న షేక్ బాజీ మాయమాటలతో



హైదరాబాదులో పరీక్షలు రాస్తున్న సమయంలో బలవంతంగా తీసుకొని వచ్చి పెళ్లి చేసుకున్నట్లు తమకు వీడియోలు పంపాడని పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకొని నిదానపురం గ్రామానికి వచ్చి తాము తమ కూతురుని పంపించమని బాజీ తల్లిదండ్రులు గ్రామస్తుల సమక్షంలో వేడుకున్నా కనికరించలేదని, పైగా తమ కూతురితోనే తమకు వ్యతిరేకంగా మాట్లాడేలా చేసాడని తెలిపారు. పెళ్లి జరిగిన తర్వాత నుండి నేర వ్యసనాలకు అలవాటు పడిన బాజీ తన కూతుర్ని అనేక మార్లు ఇబ్బందులు పెట్టాడని, తల్లిదండ్రుల నుండి తన రావలసిన వాటాను తీసుకురావాలని ఒత్తిడి చేసేవాడని ఈ విషయాలన్నీ తమ కూతురు మా బంధువులతో ఫోన్ ద్వారా సంభాషించిన క్రమంలో వెల్లడించేదని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి అనామకుడు రోమియో గా తిరుగుతున్న షేక్ బాజీ ప్రేమ పేరుతో చేసిన మోసానికి గురై తన జీవితాన్ని నాశనం తీసుకోవడంతోపాటు అవమానభారంతో కన్న పిల్లలతో సహా ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. యువత ప్రత్యకించి బాలికలు యువతులు ఇలాంటి ప్రేమ వ్యవహారాలకు బలి కావద్దని, తల్లిదండ్రులు పంచే ప్రేమతో వారి ఆశయాలకు అనుగుణంగా జీవితాన్ని ఎంచుకోవాలని, తమ కూతురు లాగా మరో ఆడబిడ్డ జీవితం బలి కావద్దన్న తమ వేదనను మీడియా ద్వారా నైనా యువత ఆలోచించుకోవాలని కోరారు. ఇదిలా ఉండగా గురువారం ఆత్మహత్య చేసుకున్న తేజ తో పాటు ఇరువురు పిల్లల మృతదేహాలను నిదానపురం గ్రామంలో ముస్లిం సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. కాగా ప్రజ షేక్ బాజీ ని ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీసులు గురువారం చోరీ కేసులో ముద్దాయిగా అదుపులోకి తీసుకొని రిమాండ్ చేశారు.

## భాగ్యలక్ష్మీకి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



*ఎర్రుపాలెం, జనవరి 24, ప్రభాతవార్త:*

రేమిడిచర్ల గ్రామ మాజీ ఎంపీటీసీ నాగిరెడ్డి వెంకయ్య మాతృమూర్తి భాగ్యలక్ష్మీ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతిచెందారు. శుక్రవారం భాగ్యలక్ష్మీ భౌతిక కాయాన్ని మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చావా రామకృష్ణ, మాజీ వైస్ఎంపీపీ రామకోటేశ్వరరావు, చిన్నకేశవరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం సొసైటీ చైర్మన్ మూల్పూరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ జిల్లా నాయకుడు పంబి సాంబశివరావు, నాయకులు చెన్నంరాజు పురుషోత్తంరాజు, సామినేని రామారావు, కాపు వరప్రసాద్, మేడిగుద్దల అప్పమ్మ, జర్నలిస్టు కుక్కల మురళీ,కలపాల ప్రవీణ్, ప్రకాష్, నాగిరెడ్డి రాంబాబు, ఆశీర్వాదం, దేవరకొండ శ్రీనివాసరావు, భుజంగరావు, సగ్గుర్తి కిషోర్, నాగేశ్వరరావు, బొర్రా మురళీమోహన్‌రావు, నాగమల్లేశ్వరరావు, కృష్ణ, మందా కాంతారావు, కంచర్ల వెంకటనర్సయ్య, నాగిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## వచ్చేది బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే

*ఎర్రుపాలెం, జనవరి 24, ప్రభాతవార్త:*



వచ్చే శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, కాబోయే ముఖ్యమంత్రి కేసీఆర్‌నేనని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సంవత్సరకాలం పరిపాలన చూసి ప్రజలు విసిగెత్తిపోతున్నారని మాజీ జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్, మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్‌ను లింగాల, కొండబాల కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ సొసైటీ కార్యాలయానికి తాళాలు వేసి నిరసన తెలిపిన సీపీఎం నాయకులు



*ఎర్రుపాలెం, జనవరి 24, ప్రభాతవార్త:*

శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎన్నికల హామీల్లో భాగంగా రైతులందరికి రూ.రెండులక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కి రైతులను మోసం చేసిందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దివ్వెల వీరయ్య విమర్శించారు. మండల పరిధిలోని అయ్యవారిగూడెం సహకార సంఘంలో 191మంది రైతులకు రూ.లక్షలోపు వడ్డీని మాత్రమే మాఫీ చేసి అసలు రుణమాఫీ చేయకపోవడం వల్ల పలు దఫాలుగా అధికారులను సంప్రదించి నిరసనలు తెలిపినా సమస్య పరిష్కరించకపోవడంతో శుక్రవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సహకార సంఘం సిబ్బందిని బయటకు పంపించి కార్యాలయాన్ని తాళాలు వేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రుణమాఫీ కాని రైతులందరికి ఎటువంటి షరతులు లేకుండా రూ.రెండులక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రూ.రెండులక్షలపైన అప్పు ఉన్న రైతులను డబ్బులు కట్టాలని చెప్పడంతో అప్పులు తెచ్చి కట్టారని రూ.రెండులక్షల రుణమాఫీ కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఈ సహకార సంఘంలో సభ్యుడైన మందడపు వీరబాబు మృతిచెందాడని రూ.50వేల నగదు బీమాను అందించలేదన్నారు. సహకార సంఘం జిల్లా అధికారుల తప్పిదం వలనే ఇన్సూరెన్స్ నగదు రాలేదని వెంటనే ఇన్సూరెన్స్ నగదు మంజూరు చేసి వీరబాబు కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సన్నరకం వడ్లకు రూ.500బోనస్ వెంటనే రైతుల ఖాతాల్లో జమచేయాలని కోరారు. అయ్యవారిగూడెం సొసైటీలో 191మంది రైతులకు రుణమాఫీ జరిగేలా చూస్తామని మండల వ్యవసాయ అధికారి సాయిశివ, సొసైటీ సీఈవో మోహన్‌రావు హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో రైతులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు, నల్లమోతు హన్మంతరావు, గామాసు జోయ్య, మందడపు ప్రభాకర్, షేక్.లాలా, మోక్షానందం, కరీం, వెంకటనారాయణరెడ్డి, రాజారావు, సామినేని సుబ్బారావు, గొల్లపూడి శ్రీహరినారాయణ, తల్లపురెడ్డి ధనలక్ష్మీ పాల్గొన్నారు.





మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## సర్వేకు, అర్హుల జాబితాకు పొంతనేది..? నిరుపేదలకే సంక్షేమ పథకాలు అందించాలి



*బోనకల్: ప్రభాతవార్త,,*

ప్రజాపాలన దరఖాస్తులకు, సామాజిక ఆర్థిక సర్వేకి గ్రామ సభల్లో ప్రకటించిన జాబితాకు పొంతనేదని, నిరుపేదలకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్ కు పలు వినతులతో కూడిన వినతిపత్రాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్లకు అనేకమంది నిరుపేదలు దరఖాస్తు చేసుకున్నారని, వీటిని అధికారులు సర్వే చేసి జాబితా పంపారన్నారు. కానీ ఆ జాబితాలో సెంటు భూమి లేని వారికి ఇందిరమ్మ ఇళ్లలో చోటు దక్కలేదని, భూములు, ఆర్థిక పరిస్థితి బాగున్న వారికి దక్కిందన్నారు. రేషన్ కార్డుల జాబితా లో భూములు, స్థలాలు, ఆదాయ వనరులు ఉన్నా కుటుంబాలకు అర్హుల జాబితాలోకి చేర్చారన్నారు. అర్హత కలిగిన వారికి మాత్రమే సంక్షేమ పథకాలు అమలుచేయాలని తాసిల్దార్ ను ఈ సందర్భంగా కోరారు. నిజమైన అర్హులను గుర్తించి వారికి మాత్రమే న్యాయం చేయాలని, అనర్హులను జాబితా నుండి తొలగించాలని కోరారు. ప్రభుత్వం సర్వేల పేరుతో కాలయాపన చేస్తూ సంవత్సరం నాలుగు నెలలుగా ప్రజలను మభ్యపెడుతూ కాలం గడుపుతుందని విమర్శించారు. జనవరి 26న అర్హులైన ప్రతి ఒక్కరి పథకాలు మంజూరు చేయాలని, లేనియెడల సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, నాయకులు గుంపుల జయరాజు, ఏఐవైఎఫ్ నాయకులు యంగల గిరి, టిడిపి నాయకులు గొల్లపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రాగిజావ పంపిణీ



*మధిరరూరల్, జనవరి 24, ప్రభాతవార్త:*

ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేయటం జరుగుతుందని ప్రిన్సిపాల్ జయదాస్ తెలిపారు. శుక్రవారం విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడి, రక్తహీనత, బలహీనంగా ఉండటం పరీక్షలు సరిగా రాయలేరని ఏకాగ్రతతో చక్కగా చదువుకోవడానికి ఈ రాగిజావను పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. పబ్లిక్ పరీక్షలు ముగిసేవరకు విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో బి.తౌరియా, లైబ్రేరియన్ కొమ్ము గురవయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

# అమ్మ అనుగ్రహం ఉంటే అన్ని ఉన్నట్లే..!

**-23వ జాతరకు ముస్తాబవుతున్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయం**

**-ఫిబ్రవరి 3 నుంచి 11 వరకు తొమ్మిది రోజుల పాటు జరగనున్న జాతర**

**-అమ్మవారి జాతరకు ఏర్పాట్లు చేస్తున్న ఆలయ కమిటీ**

**-శ్రీముత్యాలమ్మ అమ్మవారిపై భక్తులకు అపార విశ్వాసం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

అమ్మ అనుగ్రహం ఉంటే అన్ని ఉన్నట్లేనని దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి అనుగ్రహంపై భక్తులకు ప్రగాఢ విశ్వాసం, నమ్మకం మిండుగా ఉన్నాయి. భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం డివిజన్‌లోని దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయం 23వ జాతరకు ముస్తాబవుతుంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఎంతో పేరు ప్రసిద్ధి గాంచిన శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయం జాతరకు ముస్తాబవుతుంది. ఉమ్మడి రాష్ట్రంలోనే కాకుండా సమీప ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి కూడా అనేకమంది భక్తులు అమ్మవారి జాతరకు వచ్చి తమ మొక్కుబడులను చెల్లించుకుంటుంటారు. మాఘమాసం ఫిబ్రవరి 3వ తేదీ నుంచి ఫిబ్రవరి 11వ తేదీ వరకు 9 రోజుల పాటు అమ్మవారి జాతరను నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తుంది. తరతరాలుగా వెలసి ఉన్న అమ్మవారి దేవాలయం,



అమ్మవారి మహిమలు ప్రసిద్ధిగాంచి అనేకమంది భక్తులు దుమ్ముగూడెం గ్రామం వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులను మొక్కుకుంటుంటారు. 2 రెండు సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే జాతరలో తమ మొక్కుబడులను అమ్మవారికి చెల్లించుకుంటుంటారు. భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించే అమ్మవారి దేవాలయం దినదినాభివృద్ధి చెందుతూ పేరుప్రతిష్టలు గాంచింది.

**-జాతర 9 రోజులు ప్రత్యేక అలంకరణలు :** శ్రీముత్యాలమ్మ అమ్మవారికి జాతర 9 రోజులు ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం భక్తులు ఇచ్చిన పట్టువస్త్రాలు, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహిస్తుంటారు. మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ అమ్మవారు భక్తుల పూజలను అందుకుని, భక్తులను అనుగ్రహిస్తున్నారు.

**-జాతర 9 రోజులు అన్నదాన కార్యక్రమం :** భక్తులు ఇచ్చిన విరాళాలతో జాతరకు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడం జాతరకే హైలెట్‌గా నిలుస్తుంది. ఎన్ని వేలమంది భక్తులు వచ్చినా అమ్మవారి అన్నప్రసాదాలను భక్తులకు అందించేందుకు దేవాలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లను పూర్తి చేసింది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులే కాకుండా అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులందరికి అన్నదాన సౌకర్యాన్ని ఆలయ కమిటీ కల్పించింది.

**-అలరించే సాంస్కృతిక కార్యక్రమాలు :** అమ్మవారి జాతరలో రాత్రి సమయంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరిస్తుంటాయి. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పేరుగాంచిన కళాకారులచే జాతరలో ప్రతి రోజు అమ్మవారి కళావేదిక వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ నెల 3వ తేదీ మొదటి రోజు హైద్రాబాద్ కళాకారులచే బాబీ ఈవెంట్స్, 4వ తేదీ హైద్రాబాద్ సురభిడ్రామా థియేటర్ వారిచే మాయబజార్ నాటకం, 5వ తేదీ భీమవరం వారిచే మోహన్‌ఆర్కెస్ట్రా సినీ మ్యూజికల్‌నైట్, 6వ తేదీ తనుకు వారిచే స్వప్నఆర్ట్స్, సినీ డూప్స్ డా న్స్ హంగామా, 7వ తేదీన తాడేపల్లి గూడెం వారికే గుడ్‌విల్ ఆర్కెస్ట్రా సినీ మ్యూజికల్ నైట్, 8వ తేదీ భీమవరం వారిచే స్వాతి ఆర్కెస్ట్రా, 9వ తేదీన ఉమ్మడి రాష్ట్రంలో పేరు గాంచిన విశాఖపట్నం వారిచే పల్సర్‌బైక్ ఝాన్సీ, రమేష్ మాస్టర్ డాన్స్ హంగామా, 10వ తేదీ విశాఖపట్నం కళాకారులచే సుప్రీంఆర్కెస్ట్రా సినీ మ్యూజికల్ నైట్ తదితర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది.



**-జాతర ఊరేగింపు హైలెట్ :** అమ్మవారి జాతర సమయంలో 9 రోజుల్లోని మూడు పర్యాయాలు అమ్మవారి ప్రతిరూపాలైన గరగలను మేళతాళాలు, డప్పువాయిద్యాల, విచిత్రవేషధారణలతో గ్రామపురవీధుల్లో ఊరేగింపుగా తీసుకువెళ్ళి భక్తులు అందించే ప్రసాదాలను, మంగళహారుతలను స్వీకరిస్తుంటారు. జాతర చివరిరోజు 11వ తేదీన వేలాదిమంది భక్తుల ఆధ్వర్యంలో అమ్మవారి గరగల ఊరేగింపు హైలెట్‌గా నిలుస్తుంది. తూర్పుగోదావరి జిల్లా కళాకారులకే కాంతారా సెట్టింగ్స్‌తో పాటు భద్రకాళిమాత నృత్యాలు, గిరిజన నృత్యప్రదర్శన, కొమ్ము డాన్స్‌లు, డప్పు వాయిద్యాలు, వివిధ వేషధారణలు, బాణసంచాల నడుమ చివరి ఊరేగింపు జరుగుంది. జాతర ఊరేగింపును వీక్షించేందుకు అనేక ప్రాంతాల నుంచి భక్తులు, దుమ్ముగూడెం గ్రామం తరలి వచ్చి ఎంతో ఆనందాన్ని పొందుతుంటారు.

**-కొనసాగుతున్న జాతర ఏర్పాట్లు :** శ్రీముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతరకు అమ్మవారి దేవాలయం ముస్తాబైంది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లను కొనసాగిస్తున్నారు. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు వద్ద ఉన్న స్వాగత ద్వారం, గ్రామంలో ఉన్న ఆర్చీకు నూతన రంగులు అద్దారు. అలాగే దేవాలయం చుట్టూ ఉన్న విగ్రహాలకు ఆలయానికి రంగులు అద్దడంతో కొత్త రూపును సంతరించుకుంది. ఆలయ పరిసర ప్రాంతాల్లో వివిధ రకాల లైటింగ్‌సెట్‌ల నిర్మాణం కోసం పనులు కొనసాగుతున్నాయి. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా శానిటేషన్ పనులను ముమ్మర పరిచారు.

**-జాతరను విజయవంతం చేయండి**

**-చైర్మన్ చుక్క గణేష్‌రెడ్డి**



ఎంతో పేరుప్రతిష్టలు గాంచిన శ్రీముత్యాలమ్మ అమ్మవారికి 23వ జాత ర నిర్వహిస్తున్నామని, జాతరకు భక్తులు విచ్చేసి తమ మొక్కుబడులను చెల్లించుకోవాలని, జాతర విజయవంతం చేయుటకు భక్తులు సహాయ సహాకారాలు అందించాలని ఆలయ కమిటీ చైర్మన్ చుక్క గణేష్‌రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేశారు. భక్తుల సహాయ సహకారాలతో దినదినాభివృద్ధి చెందుతున్న దేవాలయానికి భక్తులు సహకరించాలని, భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# రసాబసా .. రచ్చరచ్చ

**-గ్రామసభల్లో తప్పని గలాట**

**-అధికారులకు తప్పని నిరసన సెగలు**

**-సభావేదికలపై దూసుకువచ్చిన ధరఖాస్తుదారులు**

**-సీఎం ధాం ధాం అంటూ నినదిస్తూ బైఠాయించిన ప్రజలు**

**-నిలదీతల పర్వం మధ్య ముగిసిన గ్రామసభ**

సారపాక, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ సంక్షేమ ఫలాలకై అర్హులైన లబ్ధిదారుల ఎంపిక చేసేందుకు ప్రజాపాలన గ్రామసభలకు శ్రీకారం చుట్టగా శుక్రవారం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి, భద్రాచలం పంచాయతీ ప్రత్యేకాధికారి బీ.రాహుల్ అధ్యక్షతన సారపాక మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన గ్రామసభ రసాబసా, రచ్చరచ్చగా కొనసాగింది. గ్రామసభలకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీ భరోసా, కొత్త రేషన్‌కార్డుల మంజూరు, చేర్పులు, తొలగింపులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు ధరఖాస్తు చేసుకునేందుకు కేవలం ఒక్కరోజు మాత్రమే గ్రామసభ నిర్వహించేందుకు గడువు విధించడంతో ధరఖాస్తుదారులు పోటెత్తారు. దీంతో పలు ఇబ్బందులను ఎదుర్కొన్న ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. అధికారుల అంచనాలకు మించి వచ్చిన ధరఖాస్తులు, ప్రజా



సమస్యలతో గ్రామసభ హోరెత్తింది. ఈ సందర్భంగా ఐటిడిఏ పీవో బీ.రాహుల్ మాట్లాడుతూ .. పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని, అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిస్తాయని, ఇది నిరంతర ప్రక్రియ అని, జాబితాల్లో పేరు లేని వారు మరలా ధరఖాస్తు చేసుకోవచ్చునని, ఎవ్వరూ అధైర్యపడవద్దని అన్నారు. అనంతరం అధికారులు లబ్ధిదారుల జాబితాను ప్రజలకు వివరించారు. వివరించిన అనంతరం తప్పుల తడకగా అర్హుల జాబితాలు నెలకొందని, లబ్ధిదారులు సభావేదికలపై దూసుకువచ్చి అధికారులను నిలదీశారు. దీంతో పోలీసులు ప్రజలను అదుపు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అందరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఆశించి మోసపోయామని వాపోయారు. పంచాయతీ కార్యాలయం ముందు బైఠాయించి సీఎం రేవంత్‌రెడ్డి ధాం ధాం అంటూ నినాదాలు చేశారు. కొత్త రేషన్ కార్డులకు 534, రేషన్‌కార్డుల చేర్పులు, మార్పులకు 908, మందిని, ఇందిరమ్మ ఇండ్లకు 1588 మందిని, రైతు భరోసాకు 16 మందిని లబ్ధిదారులను అర్హులుగా గుర్తించి గ్రామ సభలో పేర్లను ప్రకటించారు. గ్రామసభలో ఎంపీవో, తహసిల్దార్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

**-గ్రామసభ నిర్వహణలో అధికారులు విఫలం :** ఇదిలా ఉండగా తాజాగా ధరఖాస్తు చేసుకుందామని వచ్చిన ప్రజలు గ్రామసభ నిర్వహణలో అధికార యంత్రాంగం విఫలమయ్యారని అసహనం వ్యక్తం చేశారు. సుమారు లక్ష పైబడి ఉన్న జనాభాకు తగ్గట్టుగా కాకుండా కేవలం ఒక్కరోజు మాత్రమే నిర్వహించడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. ధరఖాస్తుల అంచనా మేరకు సరిపడా స్థలంలో గ్రామసభ నిర్వహించాల్సి ఉండగా స్థానిక పంచాయతీ కార్యాలయంలోనే గ్రామసభ నిర్వహించడంతో రద్దీ దృష్ట్యా ధరఖాస్తుదారులు ఉక్కిరిబిక్కిరికి లోనయ్యారు. కొద్దిసేపు కూర్చోని సేద తీరేందుకు సైతం అవకాశం లేకుండా పోయింది. కొందరు ధరఖాస్తుదారులు అస్వస్థతకు గురై రద్దీలో ధరఖాస్తు చేసుకునేందుకు వీలులేకుండా పోవడంతో చేసేదేమీ లేక వెనుతిరిగారు. ఇదిలా ఉండగా గ్రామసభలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా, ఘర్షణ వాతావరణం చోటుచేసుకోకుండా పోలీసులు పహారా కాసారు. అదేవిధంగా వైద్యఆరోగ్యశాఖ అధికారులు సైతం తాత్కాలిక వైద్యఆరోగ్యశిభిరాన్ని ఏర్పాటు చేశారు. పంచాయతీ అధికారులు మంచినీటి సౌకర్యాన్ని కల్పించారు.

# ఫిబ్రవరి 15 న సెలవు దినంగా ప్రకటించాలి

**-సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఆంగోత్ రాంబాబు నాయక్**

సారపాక, ప్రభాతవార్త :

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న లంబాడీల ఆరాధ్య దైవం, లంబాడీ జాతికి దిశానిర్దేశం చేసిన గొప్ప మహానుభావుడు ప్రపంచ వ్యాప్తంగా శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను 15 రోజుల పాటు ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. అంతటి ఘన చరిత్ర కల్గిన శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు పురస్కరించుకొని ప్రతీ ఏటా ఫిబ్రవరి15 న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ రాష్ట్ర సచివాలయంలో మహబూబాబాద్ యంపి పోరిక బలరాం నాయక్ కు సేవాలాల్ సేన ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. అనంతరం యంపీ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులమతాలకు అతీతంగా వారి వారి జాతి సంస్కృతి సాంప్రదాయలను గౌరవించేందుకు కట్టుబడి ఉందని , ఖచ్చితంగా శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల్ని పురస్కరించుకొని సెలవులు దినం ప్రకటించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అలాగే జయంతి వేడుకల నిర్వహణ కు కావలసిన బడ్జెట్ కూడా త్వరలో విడుదల చేయనున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గూగులోత్ రవి నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్త్యవత్ రేఖ్య నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాత్లవత్ రవి నాయక్, రూప్లాల్ రాథోడ్ ,సపావత్ మోతీలాల్ నాయక్, తిరుపతి నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**


**రూ 249 కోట్లతో వరద డ్రెయిన్ పనులు**

**రాబోయే వర్షాకాలం లోపు పూర్తి కావాలి**

**8 కోట్లతో స్లాటర్ హౌస్ నిర్మాణానికి అనువైన స్థలం ఎంపి క**

**ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల ద్వారా చెరువులు నింపుతాం**

**ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో రోడ్డు అభివృద్ధి, విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



ఖమ్మం కార్పొరేషన్ జనవరి 24 ప్రభాతవార్త

ఖమ్మం నగరంలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నగరపాలక సంస్థ పరిధి లోని 8వ డివిజన్ లో బల్లెపల్లి నుంచి బాలాపేట వరకు చేపట్టిన రోడ్డు అభివృద్ధి, విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ... 3 కోట్ల 95 లక్షలతో బల్లెపల్లి నుంచి బాలాపేట వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టామని, ఇది వైద్య కళాశాలకుఉపయోగపడుతుందని, రాబోయే రోజులలో అక్కడ కూడా రోడ్డు విస్తరణ పనులు జరుగుతాయని అన్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో నివాసాలు కోల్పోయే పేదలకు స్థలం, ఇంటి నిర్మాణం చేసి అందించాలని అన్నారు. నిరుపేదలకు ఇండ్ల స్థలాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గతంలో వచ్చిన వరద పరిస్థితులు పునరావృతం కావద్దని 249 కోట్లతో డ్రెయిన్ పనులు శనివారం నుంచి ప్రారంభిస్తున్నామని, వేసవికాలం లోపు పనులు పూర్తి కావాలని మంత్రి ఆదేశించారు. స్లాటర్ హౌస్ నిర్మాణానికి 8 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని, దీనికి అనువైన స్థలాన్ని వెంటనే ఎంపిక చేసి పనులు ప్రారంభించాలని మంత్రి కమీషనర్ కు సూచించారు. సర్దార్ పటేల్ స్టేడియంలో అథ్లెటిక్స్ కోసం మౌలిక వసతుల కల్పనకు 8 కోట్ల 5 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు గణతంత్ర దినోత్సవం నాడు శంకుస్థాపన చేయాలని అన్నారు. ఖమ్మం నగరం పరిధిలో ఉన్న మున్సిపల్ పార్కులను శుభ్రం చేస్తూ, సాయంత్రం ప్రజలు ఆహ్లాదకరంగా గడిపే విధంగా ఏర్పాటు చేసేందుకు కోటి రూపాయలను మంజూరు చేస్తున్నామని, ఈ నిధులను సక్రమంగా వినియోగించాలని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ లో 5 కోట్లతో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అన్నారు. ఖమ్మం ఖిల్లాకు సంబంధించి రోప్ వే పనులు 30 కోట్లతో చేపట్టామని, వీటికి త్వరగా టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించాలని అన్నారు. మనం చేపట్టే పనులు సకాలంలో పూర్తి కావడంతో పాటు నాణ్యతతో ఉండాలని, 10 కాలాల పాటు ప్రజలకు ఉపయోగపడాలని అన్నారు. రాబోయే 6 నెలల్లో ఖమ్మం పట్టణం రూపు రేఖలు మారిపోయాయనే మంచి పేరు రావాలని, ప్రజలకు అవసరమైన వసతుల కల్పనకు చేసే పనులకు ప్రజా ప్రతినిధులు, ప్రజలు పూర్తిగా సహకరించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి తండాకు రోడ్డు సౌకర్యం కల్పించాలని అన్నారు. రఘునాథపాలెం మండలంలోని రైతులకు ఖమ్మం నగరంలో అవసరమైన వసతులు కల్పించాలని, రైతుబజార్ లో సౌకర్యాలు కల్పించాలని, ప్రజలకు తాజా కూరగాయలు, పండించిన రైతులకు లాభం జరిగేలా చూడాలని, రైతులు ఆయిల్ పామ్ వేయాలని, మండలంలోని 30 చెరువులు ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా నింపే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ.. మంత్రి సూచనల ప్రకారం కార్పోరేషన్ లో విలీన ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టితో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. నూతన పథకాల అమలుపై ఈ డివిజన్ లో వార్డు సభ ప్రశాంతంగా జరిగిందని, నూతనంగా వచ్చిన 500 దరఖాస్తులను పరిశీలించి అర్హులైన జాబితాను తయారు చేస్తామని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెత్త తరలింపు వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేశామని, పారిశుద్ధ్య ఇన్స్ పెక్టర్ పని తీరును సైతం పర్యవేక్షిస్తున్నామని అన్నారు. నగర పురపాలక సంస్థ పని తీరు పై సలహాలు, సూచనలు, ఫిర్యాదులు స్వీకరించేందుకు నగరంలో ఒక వేయి ప్రదేశాలలో క్యూఆర్ కోడ్, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఫోన్ నెంబర్ 8333 833 696 ఏర్పాటు చేశామని, వీటికి వచ్చే ఫిర్యాదులను 24 గంటలలో పరిష్కరిస్తామని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఖమ్మం నగరం సరిహద్దుల్లో 7 బౌండరీలను గుర్తించి అక్కడ స్వాగత బోర్డులతో పాటు సిసి కెమేరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రజలకు ఉన్న రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థ కార్యాలయంలో జనవరి 25న శనివారం రోజున ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నామని అవసరమైన వారు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, 8వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు,న్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**

## 26న గాన మాధురి

ఖమ్మం కల్చరల్ జనవరి 24 ప్రభాతవార్త:

ఎస్.కె అంజాద్ పాషా కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఈనెల 26 సాయంత్రం ఐదు గంటలకు గాన మాధురి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. హిందీ తెలుగు సినీ మధుర గీతాలను ప్రముఖ గాయకులు ఆలపిస్తారని తెలిపారు. నాయకులు జనార్ధన్ రావు, ఎండి జాఫర్, ప్రకాష్, మాలతి నాయుడు, కీర్తన, ఝాన్సీ లు పాల్గొని మధురమైన గీతాలను ప్రేక్షకుల కోసం పాడి వినిపిస్తారు. కళాకారులు కళాభిమానులు సంగీత ప్రియులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అంజద్ పాషా కోరారు

## నేడు మెగాస్టార్ చిరంజీవి ఆటకావాలా పాట కావాలా

ఖమ్మం కల్చరల్ జనవరి 24 ప్రభాతవార్త:

భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మంలో సాయంత్రం 6 గంటలకు మొగిలి ఎంటర్టైన్మెంట్ వారి ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి గారి పాటలతో డాన్సులతో ఆట కావాలా పాట కావాలా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కమెడియన్ యాంకర్ మొగిలి గుణకర్ తెలిపారు. ఈ సమావేశం సందర్భంగా మాట్లాడుతూ కళాపోషకులు కళాభిమానులు చిరంజీవి అభిమానులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యక్రమ కన్వీనర్ సభాధ్యక్షులు శ్రీ జల్లా లక్ష్మీనారాయణ గారు కోరినారు. ముఖ్య అతిథిగా ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ విశిష్ట అతిథులుగా ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, లైన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, సాయి శ్రీ డెవలపర్స్ అధినేత కమర్తపు శ్రీధర్, జబర్దస్త్ ఫేమ్ కంద్రాతి చంద్రశేఖర్, జీ తెలుగు అమ్మాయిగారు సీరియల్ ఫేమ్ కుమారి హిమవర్ష, చిరంజీవి అభిమానుల సంఘం జిల్లా అధ్యక్షులు వీరేశం గౌడ్ తదితరులు పాల్గొంటున్నారు. ఈ విలేకరుల సమావేశంలో మూడు ఇంటర్నేషనల్ అవార్డు విన్నర్ ప్రముఖ గాయనీయమణి వంజా మాలతి నాయుడు, ప్రముఖ భక్తి గీతాలు గాయకులు నాగసాయి మరియు కార్యక్రమా ఆర్గనైజర్ పేరం నవీన్ తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా ఖమ్మంలో ఉన్న కళాభిమానులు, ప్రేక్షక దేవుళ్ళు మరియు చిరంజీవి అభిమానులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు

## మున్సిపల్ ఫిర్యాదులు కోసం క్యూఆర్ కోడ్ ను ప్రారంభించిన కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్ జనవరి 24 ప్రభాతవార్త



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన ఫిర్యాదుల కోసం క్యూఆర్ కోడ్ ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కమిషనర్ గారి చేతుల మీదుగా శుక్రవారం పోస్టర్ని ఆవిష్కరించడం జరిగినది. ఈ క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేసి మున్సిపల్ సంబంధించిన కంప్లైంట్స్ ఏదైనా చేయొచ్చని ఇది చాలా సులభమైన పద్ధతి అందువల్ల ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలందరూ ఉపయోగించుకొని మున్సిపల్ సంబంధిత ఏ ఫిర్యాదులైన క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేస్తే కంప్లైంట్ ఫామ్ వస్తది అట్టి ఫామ్ లో మీరు ఏ కంప్లైంట్ చేయాలి అనుకుంటున్నా దానిని కంప్లైంట్ రాసి అది తక్షణమే మున్సిపల్ అధికారులకు చేరుతుంది అట్టి కంప్లైంట్ త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ గారు తెలియజేయడం జరిగినది ఈ క్యూఆర్ కోడ్ తో పాటు +91 8333833696 నెంబర్ కి అయినా కాల్ చేసి కంప్లైంట్ చేయొచ్చని తెలిపారు.



## ఘనంగా మేయర్ జన్మదిన వేడుకలు

ఖమ్మం కార్పొరేషన్ జనవరి 24 ప్రభాతవార్త

ఖమ్మం కార్పొ రేషన్ మేయ ర్ పునుకొల్లు నీరజ జన్మదిన సం దర్భంగా కార్పొ రేషన్ కార్యా లయం నందు శుక్రవారం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ముందుగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య పూల బొకే అం దించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గౌరవ కార్పొరేటర్లు, సహాయ కమిషనర్ మహమ్మద్ షఫీ ఉల్లా, వివిధ శాఖల సిబ్బంది, నాయకులు, మున్సిపల్ కాంట్రాక్ట్ అసోసియేషన్, మర్యాద పూర్వకంగా కలిసి మేయర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మన బాధ్యత... మన కర్తవ్యం“

**ట్రాఫిక్ ఏసిపి బాణాల శ్రీనివాసులు**

క్రైమ్ ఖమ్మం జనవరి 24 ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరూ మన బాధ్యతగా భావించి రోడ్లపై సురక్షితంగా ప్రయాణిస్తూ చూసుకోవడం మన కర్తవ్యం అని ఖమ్మం నగర ట్రాఫిక్ ఏసిపి బాణాల శ్రీనివాసులు సూచించారు శుక్రవారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అవగాహన కల్పించారు నగరంలోని నెహ్రూ యువ కేంద్రం బాలికల డిగ్రీ కళాశాల వారికి సంయుక్తంగా నిర్వహించిన సమావేశంలో ప్రధానా వక్తగా హాజరై మాట్లాడారు అనంతరం ప్రసంగిస్తూ ఆధునిక ప్రపంచంలో రవాణా రోడ్డు ప్రతి మనిషికి నిత్య అవసరాలుగా మారాయి అన్నారు ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా రోడ్లను ఉపయోగిస్తున్నారని ప్రయాణ సమయంలో వెనకా ముందు చూసుకోవాలన్నారు ప్రస్తుతం రవాణా వ్యవస్థ




ప్రయాణ సమయాన్ని తగ్గించినప్పటికీ ఇది మానవ జీవితానికి ప్రమాదాన్ని కూడా పెంచింది అన్నారు ప్రతి ఏడాది ట్రాఫిక్ ప్రమాదాల వల్ల వేలాదిమంది ప్రాణాలను బలిగొంటున్నయని వివరించారు ట్రాఫిక్ అంచనా నిబంధన బట్టి చూస్తే ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న ప్రతి సంవత్సరం 1,50,000 మంది పైగా ట్రాఫిక్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని నివేధికలు చెబుతున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు ఆర్ ఐ సాంబశివరావు నెహ్రూ యువ కేంద్రం ప్రోగ్రాం ఆఫీసర్ కమర్తపు భానుచందర్ ఎన్ఎస్ఎస్ పిఓలు రామస్వామి శ్యామలాదేవి షారుక్ ఇమ్రాన్ జాగృతి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సునంద లెక్చరర్లు సిబ్బంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు




## మణుగూరు ఏరియా అత్యుత్తమ ఉద్యోగులు

**- ఈనెల 26న ఘనసన్మానం**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి24 :*



బొగ్గు ఉత్పత్తే లక్ష్యంగా పనిలో అంకితభావంతో పనిచేసిన మణుగూరు ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా 6మంది ఎంపికైనట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ శుక్రవారం తెలిపారు. ఈ నెల 26న గణతంత్ర దినోతనసవ వేడుకల్లో భాగంగా భద్రాద్రి స్టేడియంలో అత్యుత్తమ కార్మికులను ఏరియా జీఎం దుర్గం రామచందర్ అవార్డులతో సన్మానించనున్నట్లు ఆయన తెలిపారు. మణుగూరు ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా దొమ్మేటి పూర్ణ చందర్‌రావు(ఈపీ ఆపరేటర్, పీకేఓసీ), వజ్రాల శివకోటాచారి(ఈపీ వెల్డర్, పీకేఓసీ), గూడూరు అనిల్‌కుమార్ (ఓర్‌మెన్, మణుగూరు ఓసీ), కుడిపుడి శ్రీనివాస్(సీనియర్ మైనింగ్ సర్దార్, కేపీయూజీ), గుండి నర్సింహారావు (కన్వేయర్ ఆపరేటర్, కేసీహెచ్‌పీ), కె.వెంకటేశ్వర్లు, (ఎలక్ట్రీషియన్, ఏరియావర్క్‌షాప్)లు ఎంపికయ్యారన్నారు. ఈ ఉద్యోగులకు మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏరియా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

**- ఉత్తమ సింగరేణియన్ :** మణుగూరుఏరియా ఉత్తమ సింగరేణియన్‌గా మణుగూరుఓసీలో పనిచేస్తున్న ఎస్కే.ఖాదర్‌బాబు (ఫిట్టర్)ఎంపికయ్యారు. ఈ నెల 26న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నిర్వహించే సెంట్రల్ ఫంక్షన్‌లో సింగరేణి సంస్థ సీఅండ్ఎండీ ఎన్.బలరాం ఘనంగా సన్మానించనున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు.



## న్యాయచైతన్య సదస్సు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 24 :*



మణుగూరు మండల కేంద్రంలోని ట్రైబల్‌వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శనివారం న్యాయచైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మణుగూరు జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ కోర్టు మెజిస్ట్రేట్ కె.సూరిరెడ్డి, ప్రిన్సిపాల్ రాణి, బార్‌అసోసియేషన్ అధ్యక్షులు మేదరమెట్ల శ్రీనివాసరావు, న్యాయవాదులు కె.విజయారావు, పద్మావతి, పోశం భాస్కర్‌రావు, అంకం సర్వేశ్వరరావు, సాయి మోహన్, కోర్టు సిబ్బంది సిద్ధార్థ, శంకర్, శ్రీకర్, బుచ్చిబాబు, కిషోర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## క్షయవ్యాదిపై అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి24 :*

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని వలస ఆదివాసీ గిరిజనగ్రామం పెద్దిపల్లిలో క్షయవ్యాదిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్, సబ్‌యూనిట్ ఆఫీసర్ వీరాస్వామి, సిబ్బంది రాంప్రసాద్, కృష్ణ, వెంకటమ్మ, ఉపేందర్, ప్రేమ్, రోజా తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ కులాలు ఐకమత్యంతో అభివృద్ధిచెందాలి

**-అన్నివర్గాల శ్రేయస్సుకు ప్రత్యేక నిధులు**

**- మణుగూరు ఎస్సీకమ్యూనిటీహాలు భూమిపూజలో ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి24 :*

ఎస్సీ కులాలు ఐకమత్యంతో ఉండి హక్కులు సాధించుకుంటూ అభివృద్ధి చెందాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలో ఎస్సీకమ్యూనిటీహాలు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహనీయులు, ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రాజ్యాంగస్ఫూర్తితో వారు కల్పించిన రిజర్వేషన్ హక్కులతో నేను మీముందు ఈరోజు శాసనసభ్యునిగా మాట్లాడడం జరుగుతుందన్నారు. భవిష్యత్‌తరాలను దృష్టిలో ఉంచుకొని సమాజంలోని అన్నివర్గాలకు న్యాయం జరిగేలా



డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. అన్నిహంగులతో కూడిన ఎస్సీ కమ్యూనిటీహాలు నిర్మాణానికి పూర్తిగా సహకరిస్తానని అన్నారు. సింగరేణి సంస్థ ఈ ప్రాంత అభివృద్ధికి, అన్నివర్గాల శ్రేయస్సుకు ప్రత్యేక నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు. సింగరేణి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, సింగరేణి గనుల విస్తరణకు తనవంతు సహాయసహకారాలు అందజేస్తానన్నారు. అనంతరం దళిత సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాయం, ఏరియా జీఎం దుర్గం రామచందర్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) వెంకటేశ్వర్లు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, మణుగూరు ఎంపీడీవో శ్రీనివాస రావు, పీఆర్ డీఈ సత్యనారాయణ, ఇరిగేషన్ డీఈ బర్ల రమేష్‌బాబు, సీఎంవోఏఐ వైస్‌ప్రెసిడెంట్ జి.కల్యాణ్ రామ్, ఐఎన్‌టీయూసీ వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, ఎంపీవో పి.వెంకటేశ్వర్లు, పీఆర్ ఏఈ రామారావు, ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోషియేషన్ అధ్యక్షులు ఎస్.కుమారస్వామి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మాలమహానాడు రాష్ట్రనాయకులు బూర్గుల వెంకటేశ్వర్లు, పప్పుల జాన్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు బోయిళ్ల నర్సింహారావు, మాదిగజేఏసీ రాష్ట్రనాయకులు సిద్దెల తిరుమలరావు, మాజీ డీసీసీబీ డైరెక్టర్ బోయిళ్ల రమణయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు రావులపల్లి రామ్మూర్తి, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ మాలకొండయ్య, దళితసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 31న టీయూసీఐ రాష్ట్రమహాసభను జయప్రదం చేయాలి

**- టీయూసీఐ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 24 :*



ఈ నెల 31న ఇల్లందులో జరగనున్న ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(టీయూసీఐ) రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం ఆ యూనియన్ మణుగూరు బ్రాంచి కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థలో దుమ్ముధూళిలో పర్మినెంటు కార్మికులతో సమానంగా కాంట్రాక్టు కార్మికులకు కూడా పనిచేస్తున్నప్పటికీ వారి శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా సింగరేణి సంస్థ యాజమాన్యం వివక్షచూపుతుందన్నారు. కోలిండియాలో కాంట్రాక్టు కార్మికులకు హైపవర్‌కమిటీ వేతనాలు చెల్లిస్తున్నప్పటికీ సింగరేణిలో చెల్లించకపోవడం సరైనదికాదన్నారు. మణుగూరు కాంట్రాక్టు కార్మికులు మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా నాయకులు జె.అశోక్, వి.జానయ్య, వి.సంజీవరెడ్డి, జె.యాకయ్య, విజయ్, దేవీ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- మణుగూరు ఏరియాలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 24 :*

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ మాట్లాడుతూ.. సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అండర్‌గ్రౌండ్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు అండర్‌గ్రౌండ్ అలవెన్సులు చెల్లించాలని, మైన్స్‌యాక్టు ప్రకారం లీవులు, పండుగ సెలవులు ఇవ్వాలన్నారు. నాగాల పేరుతో ఫైన్ విధించే చట్టాన్ని రద్దుచేయాలని, ఉద్యోగభద్రత కల్పించాలన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. వైస్‌ప్రెసిడెంట్ మల్లెల రామనర్సయ్య, ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్, శనిగారపు కుమారస్వామి, కె.అవినాష్, ప్రవీణ్‌కుమార్, తదితరులున్నారు.

# ఇల్లులేని ప్రతి పేదకుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు

**- పినపాక నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు**

**- మణుగూరు ప్రజాపాలన గ్రామసభలో ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి24 :*

ఇల్లులేని ప్రతి పేదకుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు కల్పించడమే కాంగ్రెస్‌ప్రభుత్వ లక్ష్యమని అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మున్సిపాలిటీలోని భగత్‌సింగ్‌నగర్, కాళీమాత ఏరియా, గాంధీనగర్ ఏరియాల్లో ప్రజాపాలన గ్రామసభల్లో పాల్గొని మాట్లాడారు. ఇండ్లులేని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ



ఇండ్లు మంజూరుచేయడమే కాంగ్రెస్‌ప్రభుత్వ సంకల్పమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు. రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 4సంక్షేమ పథకాలను అమలుచేస్తుందని, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రైతుభరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల కోసం ప్రజాపాలన గ్రామసభలను ఏర్పాటుచేసి ప్రతి పేద, బడుగుబలహీన కుటుంబాలకు ఈ నెల 26 గణతంత్ర దినోత్సవం రోజున హక్కు పత్రాలు అందజేసేవిధంగా కృషిచేస్తుందన్నారు. పినపాక నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరువచ్చాయని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు. ప్రజాపాలన గ్రామసభలలో ప్రజలే అర్హులను గుర్తించాలని, పార్టీలకు అతీతంగా అన్ని పథకాలు అందజేస్తామని ఆయన అన్నారు. మణుగూరు మున్సిపల్ కమిషనర్ యాదగిరిగౌడ్, ఏఈవో లక్ష్మణరావు, ఆర్ఐ లీలావతి, మణుగూరు పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శివసైదులు, నీలకంఠేశ్వరస్వామి ఆలయ చైర్మన్ కూచిపూడి బాబు, మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం శక్తితో అవకాశాలను అందిపుచ్చుకోవాలి...



**టేకులపల్లి, ప్రభాతవార్త:** గిరిజన మహిళలు ఇంటిపట్టునే ఉండి ఖాళీగా ఉండకుండా పై చదువులు చదివి ఉద్యోగాలు కోసం ఎదురు చూడకుండా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అందిపుచ్చుకొని స్వస్శక్తితో కుటీర పరిశ్రమ నెలకొల్పుకొని వారి కుటుంబాన్ని పోషించుకోవడమే కాక పదిమందికి ఉపాధి కల్పించడం సంతోషకరమని, అలాగే మార్కెట్ పరంగా వెసులుబాటు కల్పించుకొని ఆర్థికంగా లాభాల బాటలో నడవాలనిఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. శుక్రవారం టేకులపల్లి గ్రామంలో నెలకొల్పిన సఖి నాప్కిన్ యూనిట్ ను శానిటరీ నాప్కిన్ యూనిట్ మహిళల సమక్షంలో వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నిరుద్యోగులైన గిరిజన 05 గురు యువతులు తొమ్మిది లక్షల 90 వేల సబ్సిడీతో 16 లక్షల ఖర్చుతో నిర్మాణం చేపట్టిన నాప్కెన్ యూనిట్ ను గిరిజన మహిళలు అందరూ కలిసికట్టుగా ఉండి చిన్న తరహా పరిశ్రమ నెలకొల్పుకొని జీవనోపాధి పెంపొందించుకోవడం చాలా అభినందించదగ్గ విషయమని అన్నారు. యూనిట్ కాస్ట్ మరియు మిషనరీ నాప్కెన్ల తయారీ గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొంది జీవనాధారం పెంపొందించుకోవడానికి 16 లక్షల కాస్ట్ తో సఖి శానిటరీ నాప్కిన్ యూనిట్ నెలకొల్పుకొని, తయారుచేసిన నాప్కెన్లను మహిళా గ్రూపుల ద్వారా అమ్ముకాలు జరుపుకొని లబ్ధి పొందాలని అన్నారు. సఖి శానిటరీ నాప్కిన్ యూనిట్ ఏర్పాటుకు 16 లక్షలు యూనిట్ కాస్ట్ కాగా 9, 90,000 సబ్సిడీ మరియు లక్ష65,000 బెనిఫిషర్ కంట్రిబ్యూషన్, బ్యాంకు రుణము 4,95,000 అందించడంతో యూనిట్ ఏర్పాటు చేసుకున్నామని మహిళలు తెలిపారు . నిరుద్యోగులైన గిరిజన యువతులు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని ఆర్థికంగా ఎదగాలని, ఇక్కడ తయారు చేస్తున్న నాప్కెన్లు గ్రామాలలోని అన్ని గ్రామ సమైక్య సమావేశాలలో, మండల సమైక్య సమావేశాలలో తప్పనిసరిగా మహిళలకు అవగాహన కల్పించి అన్ని గ్రామాలలో కొనుగోలు చేసే విధంగా చూడాలని అలాగే గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేయడానికి ప్రయత్నిస్తామని, వైద్య ఆరోగ్య శాఖ వారితో సంప్రదించి మార్కెట్ సౌకర్యం కల్పించే విధంగా చూస్తామని అన్నారు. అలాగే ప్రతి గ్రామంలో విరివిగా ప్రచారం చేయాలని అలాగే కిరాణా షాపులలో కూడా సరఫరా చేసి మహిళలు మాత్రం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చిన్న తరహా పరిశ్రమను వృద్ధిలోకి తీసుకొచ్చి లాభాల బాటలో నడిచేలా చూడాలని మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ జేడీఎం హరికృష్ణ, ఐకెపి ఎపిఎం రవికుమార్, బాణావత్ పుల్లమ్మ, మాలోత్ కరుణ, గౌస్య, చిట్టెమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఇల్లందుకు గుర్తింపు తీసుకొచ్చాం.

**. అవినీతి రహితంగా పాలించాం..**

**సహకరించిన అందరికీ రుణపడి ఉంటా..**



**ఇల్లందు, జనవరి 24, ప్రభాత వార్త:** మున్సిపాలిటీలో గత ఐదేళ్ల పాలన కాలంలో అవినీతికి తావు లేకుండా స్వచ్ఛమైన పాలన అందించామని, సహకరించిన అందరికీ రుణపడి ఉంటామని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అన్నారు. ఈనెల 26 తో పాలకవర్గం గడువు ముగియనుండగా మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇల్లందు పట్టణ ప్రజలు, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, అధికారుల కృషి, సహాయ, సహకారాల వల్ల దేశ, రాష్ట్ర స్థాయిలో పలు అవార్డులు గెలుచుకున్నామన్నారు. దీంతో ఇల్లందు మున్సిపాలిటీ కి ప్రత్యేక గుర్తింపు వచ్చిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. మున్సిపాలిటీకి ఆదాయం పెంచడమే కాకుండా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచామన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాత మధుల సహకారంతో అప్పటి టిఆర్ఎస్ పార్టీలో చేరి మున్సిపల్ చైర్మన్ అయిన విషయం విధితమే అన్నారు. గత 30 ఏళ్లుగా కొనసాగిస్తున్న విద్యాసంస్థలను విడిచి ప్రజాసేవలోకి రావడం జరిగిందన్నారు. 2020 సంవత్సరంలో వచ్చిన కరోనా మహమ్మారితో పాలకవర్గం యుద్ధం చేసిందన్నారు. కరోనా వల్ల చనిపోయిన 25 మందికి అంత్యక్రియలు సైతం నిర్వహించామన్నారు. గతంలో కార్మికులకు ఆరేడు నెలలకు ఒకసారి వేతనాలు ఇచ్చే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం క్రమం తప్పకుండా వేతనాలు చెల్లిస్తున్నామన్నారు. గతంలో ఇంటి నిర్మాణానికి, పంప్ కనెక్షన్ కోసం ఎంతో ఖర్చు అయ్యేదని, కానీ ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయించిన రేటుతో సుమారు 500 ఇండ్ల నిర్మాణాలు జరిగాయన్నారు. నాడు వారానికి ఒకసారి నీళ్లు వచ్చే పరిస్థితి నుండి మిషన్ భగీరథ ద్వారా పట్టణంలో నేడు సుమారు 95 శాతం ఇళ్లకు రోజు విడిచి రోజు నీరు సరఫరా చేయడం జరుగుతున్నదన్నారు. పట్టణంలో నిరుపయోగంగా ఉన్న రెండు వాటర్ ట్యాంకులను మరమ్మత్తులు చేయించడంతోపాటు మరో రెండు నూతన ట్యాంకులు నిర్మించామన్నారు. శానిటేషన్ కార్మికులకు గతంలో ఇచ్చే రూ. 8,600ల నుండి దశలవారీగా పెంచుతూ ప్రస్తుతం రూ.16,600లకు పెంచి ఇస్తున్నామన్నారు. చెత్త సేకరించే కార్మికులకు వెయ్యి రూపాయల నుండి రూ.10,000లకు పెంచామన్నారు. పట్టణంలోని 44 ఎకరాల భూమిని మున్సిపాలిటీ ఆస్తులుగా మలచి చివరి రోజు వరకు ప్రజాసేవే లక్ష్యంగా పనిచేశామని తెలిపారు. జీవో నెంబర్ 76 ద్వారా 2,600 ఇళ్లకు పట్టాలిచ్చామని, ఇంకో 1500 ఇండ్లకు త్వరలో పట్టాలు ఇవ్వనున్నామని అన్నారు. మున్సిపాలిటీకి అవసరమైన పనుల కోసం కేంద్ర ప్రభుత్వానికి పలు నివేదికలు సమర్పించి కోటి రూపాయలు మంజూరు చేయించుకున్నామన్నారు. తద్వారా బయో మైనింగ్ పద్ధతి ద్వారా చెత్తను తొలగిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ప్రధాన మున్సిపాలిటీలకు తీసిపోకుండా డీఆర్సీ నిర్మించి తడి, పొడి చెత్తతో ఎరువు తయారు చేస్తున్నామని అన్నారు. ఎఫ్ ఎస్ టి పి ద్వారా మల వ్యర్ధాలను శుద్ధి చేసేందుకు జిల్లాలోనే మొట్టమొదటి కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతి సంవత్సరం ఇల్లందు మున్సిపాలిటీలో 100 పన్నులు వసూలు చేసి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందామని చెప్పుకొచ్చారు. పట్టణ పరిధిలో అక్రమ కట్టడాలను నివారించామన్నారు. మున్సిపాలిటీకి ఆదాయం పెంచేందుకు 35 షాపింగ్, వెండర్ రూములను నిర్మించామన్నారు. లక్షల రూపాయలతో సెంట్రల్, వీధిలైట్లు ఏర్పాటు చేశామన్నారు. రహదారి పక్కన డ్రైనేజీ, ఫుట్ పాత్ సౌకర్యాన్ని కల్పించామన్నారు. 2023 24 సంవత్సరానికి గాను ఉత్తమ హరితహారం అవార్డుతో పాటు మినిస్ట్రీ ఆఫ్ ఫారెస్ట్ నుండి అవార్డు పొందామన్నారు. రూ.25 లక్షలతో మంచినీటి ఫిల్టర్ బెడ్ పనులు చేపట్టామన్నారు. శానిటేషన్, హరితహారం, పిపిటి విభాగాలలో మూడుసార్లు రాష్ట్ర, రెండుసార్లు జాతీయ అవార్డులను పొంది చేంజ్ మేకర్ గా గుర్తింపు తీసుకురావడం గర్వకారణంగా ఉందన్నారు. తాము తీసుకున్న నిర్ణయాలు, చేసిన పనికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వ 15వ, ఆర్థిక ప్రణాళిక సంఘం నుండి సదస్సుకు ఆహ్వానం వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వరుసగా రెండుసార్లు ఉత్తమ మున్సిపాలిటీ అవార్డు అందుకున్నామన్నారు. ఇల్లందులపాడు చెరువు సమీపంలో స్విమ్మింగ్ పూల్ నిర్మించామన్నారు. ఈ విధంగా అనేక పనులు పట్టణంలో చేసే అవకాశం రావడం మా పాలకవర్గ అదృష్టం అన్నారు. రానున్న మున్సిపల్ పాలకవర్గం కూడా ఇదే తరహా పాలన అందించి ప్రజల మన్ననలను పొందాలని కోరారు. ఈ సమావేశంలో కమిషనర్ శ్రీకాంత్, కౌన్సిలర్లు వారా రవి, కటకం పద్మావతి, కొక్కు నాగేశ్వరరావు, ఆజాం, పత్తి స్వప్న, మొగిలి లక్ష్మి, అంకేపాక నవీన్ తదితరులు ఉన్నారు.

## కార్యదర్శి పై దాడికి పాల్పడిన వారిపై కేసు

**టేకులపల్లి, ప్రభాతవార్త:** టేకులపల్లి గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహిస్తుండగా గ్రామపంచాయతీ కార్యదర్శి పై దాడికి యత్నించిన వారిపై శుక్రవారం టేకులపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ఉప్పు దీప్తి గ్రామ సభ నిర్వహిస్తుండగా విధులకు ఆటంకం కలిగించి తనపై దుర్భాషలాడినందుకు , దాడికి యత్నించినందుకు టేకులపల్లి పంచాయతీకి చెందిన ఆ మెడ రేణుక, అజ్మీరా భారతి, గుడిపూడి సత్యనారాయణ మరికొందరిపై పంచాయతీ కార్యదర్శి దీప్తి ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## పివైఎల్ రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక



**గుండాల, ప్రభాతవార్త:** ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) రాష్ట్ర నూతన కమిటీని గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఎన్నుకున్నారు. రాష్ట్ర నూతన అధ్యక్షునిగా మోకాళ్ళ రమేష్, ప్రధాన కార్యదర్శిగా కోల లక్ష్మీనారాయణలతో 26 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## వద్దిరాజు జన్మదిన వేడుకలు జరిపిన బిఆర్ఎస్

**ఇల్లెందు, జనవరి 24, ప్రభాత వార్త**



బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలను స్థానిక సీతారామ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ మాట్లాడారు. వద్దిరాజు రవిచంద్ర ఆయురారోగ్యాలతో వర్థిల్లుతూ మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్. రంగనాథ్, సిరివేరి సత్యనారాయణ, దేవిలాల్, ప్రమోద్, జబ్బార్, గిన్నారపు రాజేష్, హరికృష్ణ, సనా రాజేష్, వాసు, రవితేజ, పోశం తదితరులు ఉన్నారు.

## అర్హులు ప్రతి ఒక్కరూ అప్లై చేసుకోండి
## ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి, ప్రభాతవార్త:** అర్హుల లిస్టులో పేరురని ప్రతి ఒక్కరు అప్లై చేసుకోవాలని, అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం టేకులపల్లి పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు, తడికలపూడి, గంగారం,ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరయ్యారు. సులానగర్, కోయగూడెం, కొప్పురాయి, మేళ్లమడుగు, గ్రామపంచాయతీలో మండల అధికారి గ్రామసభలు నిర్వహించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడారు..... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారంటీ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుంటే, జీర్ణించుకోలేని బీ.ఆర్.ఎస్ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల చిల్లర మల్లర ఘర్షణలు చేస్తూ, తమ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని, పేదలకు అందించే అభివృద్ధి, సంక్షేమ పథకాలను అడ్డుకోవాలని చూసే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనంతరం మండల తహశీల్దార్ నాగ భవానితో కలిసి మండల వ్యాప్తంగా 131 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు. టేకులపల్లి పంచాయతీలోని గ్రామ సభలో అర్హుల ఉన్న మాకు ఇందిరమ్మ ఇల్లు లిస్టులో పేరు లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అనర్హులను సెలెక్ట్ చేశారని, అధికారులపై విమర్శలు చేశారు. వితంతువులు, వికలాంగులు, నిరుపేదలకు, కిరాయిన్లో బతికే వారికి ఇల్లు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లిస్టును పూర్తిగా తీసేసి పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీందర్ రావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇస్లావత్ రెడ్యా నాయక్, మూడ్ సంజయ్, తౌడోజు భిక్షమయ్య, గణేష్, మాజీ సర్పంచ్ బోడ సరిత, ఉపసర్పంచ్ కట్టుకోజ్వాల సురేష్, సీపీ తాటి పాముల సురేష్, బోడ ఎస్సై శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్, మండల పార్టీ అధ్యక్షుడు భూక్యా దేవా నాయక్, జిల్లా మహిళా నాయకురాలు బండ్ల రజనీ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతాపరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ మ ట్ట



**సత్తుపల్లి జనవరి 24 ప్రభాత్ వార్త**

సత్తుపల్లి మండలం సదాశివుని పేట గ్రామం లో తుంబూరు ప్రతాప్ రెడ్డి సతీమణి తుంబు రూ ఉమామహేశ్వర్ రెడ్డి మాతృమూర్తి కీ " శే " లు తుంబూరు భారతి ఇటీవల మరణించగా శుక్రవారంవారి స్వగృహానికెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్. డాక్టర్ తో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు మల్లీ రెడ్డి మురళి రెడ్డి సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పథకంకు ధరఖాస్తుల ఆహ్వానం

**కామేపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:**



రైతు భరోసా పథకం (వ్యవసాయ పెట్టుబడి సహాయ పథకం యాసంగి 2024-25) కొరకు అర్హులైన రైతులు ధరఖాస్తు చేసుకోవాలని కామేపల్లి మండల వ్యవసాయ శాఖాధికారి బి.తారాదేవి శుక్రవారం కోరారు.1 జనవరి 2025 వరకు కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్ పుస్తకం రైతులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. పట్టాదారు పాసు పుస్తకం లేదా డిజిటల్ సంతకమైన జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ సేవింగ్ ఖాతా జిరాక్స్, పూర్తిగా నింపబడిన ధరఖాస్తు ఫారంకు ఆయా పత్రాలను జతపరచి వ్యవసాయ విస్తరణాధికారులకు సమర్పించాలని కోరారు.గతంలో పెట్టుబడి సహాయం వచ్చిన రైతుల బ్యాంకు,అకౌంట్ నెంబర్ మార్పులు ఉంటే ధరఖాస్తు ఫారం నింపి సమర్పించాలని కోరారు.1-1-2025 నాటికి భూ భారతి (ధరణి) పోర్టల్‌లో ఉన్న పట్టాదారుల డేటా రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతులకు సాయం అందించేందుకు భూమి పరిపాలన ప్రధాన కమిషన్ నుండి పొందబడింది.డిజిటల్ సంతకం అయిన రైతులు కూడా అర్హులే అన్నారు. గతంలో రైతుబంధు పొందిన రైతులు మళ్లీ ధరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పరిశీలన



**కామేపల్లి, జనవరి 21 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం టేకులతండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలను వైరా ఏటీడీవో జయరుద్దీన్ శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పనులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.3,4,5 తరగతుల విద్యార్థుల కోసం ఐటీడీఏ పీవో ప్రత్యేకంగా రూపిందించిన ఉద్దీపకము వర్క్ బుక్ పై విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు.వారి వెంట ఎస్‌సిఆర్‌పి బి.బాల ఉన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేశ్వరి, రాజా నాయక్, ఎస్.కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలు

**కామేపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో దంపతులు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం పొన్నెకల్లు బుగ్గవాగు సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది.డోర్నకల్ మండలం బూరుగుపాడుకు చెందిన ఇస్లావత్ భాష అతని భార్య సుజాత పిల్లలను హాస్టల్‌కు పంపించి మోటార్ సైకిల్‌పై కొత్త లింగాల నుంచి బూరుగుపాడుకు వెలుతుండగా డోర్నకల్ నుండి కొత్తలింగాల వైపు వస్తున్న లారీ వారిని ఢీ కొట్టింది.దీంతో భార్యభర్తలు తీవ్రంగా గాయపడ్డారు.గాయపడిన వారికి కామేపల్లి 108 ఈఎంటి కొండ ప్రసాద్, ఫైలెట్ పోతనబోయిన సుధాకర్‌రావు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించాలి




**దమ్మపేట, జనవరి 24 ప్రభాతవార్త:**

అర్హులైన ప్రతీ పేదవానికి సంక్షేమపథకాలు అందించాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పిల్లి నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పుల్లయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ లింకులేకుండా భూమిలేని కూలీలందరికి రూ.12వేలు ఇవ్వాలని, ఇంటిస్థలం లేని వారికి ప్రభుత్వమే ఇంటి స్థలం చూపించి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించాలని, నిజమైన అర్హులకే పథకాలు అందించాలని, ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని, పోడు రైతులకు రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిట్టల అర్జునరావు, దొడ్డ లక్ష్మినారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, రావుల శోభన్‌బాబు, పెనుబల్లి నానారావు, చెన్నకేశవులు, కొప్పుల శ్రీనివాసరావు, భోగ్యం నర్సింహారావు, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ ఆవరణ శుభ్రంగా ఉంచాలి -ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**అశ్వారావుపేట రూరల్, జనవరి 24 ప్రభాతవార్త:**

బస్టాండ్ ఆవరణను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని స్థానిక ఎమె మ్మల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం అశ్వారావుపేట ఆర్‌టిసి బస్టాండ్ ప్రాంగణంలో స్వచ్ఛ ఆర్‌టిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, మండల అధికారులతో కలిసి బస్టాండ్ ఆవరణను ఉదయం 6గంటల నుండి 8 గంటల వరకూ బస్టాండ్ ఆవరణను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే ఆర్‌టిసి ప్రాంగణాన్ని



పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని అన్నారు. ప్రయాణీకులకు అసౌకర్యం కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను సూచించారు.

## పేట గ్రామ సభలో గందరగోళం

**అశ్వారావుపేట రూరల్, జనవరి 24 ప్రభాతవార్త:**



మండల కేంద్రం అశ్వారావుపేటలో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన గ్రామ సభ శుక్రవారం గందరగోళంగా సాగింది. స్థానిక ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో నిర్వహించిన గ్రామసభలో అధికారులు చదివి వినిపిస్తున్న లబ్దిదారుల జాబితాలో తమ పేర్లు లేవంటూ గ్రామ సభలో ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. అధికారులు ఆశావాహులు చుట్టుముట్టి ఇల్లు లేని పేదలకు ప్రభుత్వం అన్యాయం చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేసేంతవరకూ ఆందోళణ విరమించేది లేదని అధికారులను హెచ్చరించారు. దీంతో గ్రామ సభ రసాభసగా సాగింది.




## గ్రామ కమిటీ అధ్యక్షునిగా చిర్నేని



**దమ్మపేట, ఏజెన్సీ, జనవరి 24 ప్రభాతవార్త**

:అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశానుసారం గ్రామ కమిటీ అధ్యక్షుల ఎన్నిక నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా మందలపల్లి కాంగ్రెస్ గ్రామ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. మందలపల్లి కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిర్నేని వెంకయ్యను కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మిగిలిన కమిటీ సభ్యులు గౌరవ అధ్యక్షులుగా కందుల సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా ప్రసాద్, కార్యదర్శిగా సురేష్, ఉప కార్యదర్శిగా కనపర్తి ధర్మారావు ఎన్నికయ్యారు.నూతన కమిటీకి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదాలు నివారణ పై డ్రైవర్లకు అవగాహన



**దమ్మపేట,ఏజెన్సీ,జనవరి 24 ప్రభాతవార్త :**

రోడ్డు భద్రత ఉత్సవాలలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై దమ్మ పేట ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి ట్రాక్టర్ డ్రైవర్లకు శుక్రవారం అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ట్రాక్టర్ వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లు అంటించి రోడ్డు ప్రమాదాలు నివారించాలని తెలిపారు. అలాగే ప్రతి ఒక్క డ్రైవర్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డ్రైవర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ గింజల లక్ష్మారెడ్డి మృతి

**కామేపల్లి, జనవరి 21 ప్రభాతవార్త:**

పొన్నెకల్లు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ ఎంపీటీసీ సభ్యులు గింజల లక్ష్మారెడ్డి (85) శుక్రవారం మృతి చెందారు.గత



కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ మృతి చెందాడు.లక్ష్మారెడ్డి మృతదేహంపై తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.లక్ష్మారెడ్డి మృతి తీరని లోటని వారి సేవలు మరువలేనివని అన్నారు.బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.లక్ష్మారెడ్డి మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్‌బాబు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మాజీ ఎంపీపీ మాలోతు సరిరాం నాయక్,మాజీ ఎంపీటీసీలు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నలమోతు లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకులు వల్లభనేని అశోక్, కిషన్, నల్లమోతు వెంకటనర్సయ్య తదితరులు పాల్గొని లక్ష్మారెడ్డికి నివాళులర్పించి సేవలను కొనియాడారు.

## అంగరంగ వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణం



*వైరా, జనవరి24,ప్రభాతవార్త:*
వైరాలోని శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రం సమీపంలో ఉన్న శ్రీసత్యసాయి వేద పాఠశాల నందు శ్రీసత్యసాయిబాబా వారి శత జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని దేవతమూర్తుల కళ్యాణ మహోత్సవం లో భాగంగా శుక్రవారం శ్రీసీతారాములు కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీసత్యసాయి బాబా వారి సృష్టించిన దివ్య మంగళసూత్రం చేత కళ్యాణంలో కూర్చొన్న దంపతులచే కళ్యాణం వైభోగం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి 400 మంది జంటలు ఈ సీతారామ కళ్యాణంలో పాల్గొని పూజలు నిర్వహించారు. వేద ఘనపాటులైనా 24 మందిచే కళ్యాణం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర శ్రీసత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షులు పి.వెంకట్రావు, జిల్లా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర్‌రావు, సమితి కన్వీనర్ సిహెచ్.శేష సత్యకుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జంద్యాల గౌరీనాథశాస్రినత, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ పుట్టపర్తి ఉపాధ్యక్షులు ఆర్‌జె.రత్నాకర్, కార్యదర్శి బ్రహ్మశ్రీ కరెడ్ల సూర్యనారాయణ, సహాయ కార్యదర్శి బ్రహ్మశ్రీ శ్రీష్ణ చంద్రశేఖర్, సత్యసాయి సేవా సంస్థల భక్తులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, చింతోజు నాగేశ్వరరావు, కన్యదారి హనుమాయమ్మ, వేద పాఠశాల అధ్యాపకులు దుబ్బాక కుమార్‌శర్మ, చింతలపూడి వెంకటేశ్వరరావు, శ్రీరామన అచ్యుత్, జిల్లా మహిళా కోఆర్డినేటర్లు జిల్లా మహిళా కార్యవర్గం, భక్తులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆశీస్సులు అందరికి ఉండాలి:తుమ్మల



*వైరా, జనవరి24,ప్రభాతవార్త:*
శాస్త్రనగర్‌లో శ్రీసత్యసాయి వేద పాఠశాల ఆవరణలో భగవాన్ సత్యసాయి బాబా వారి శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శతజయంతి ఉత్సవాల సందర్భంగా దేవతమూర్తుల శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణ మహోతనసవంలో రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, సత్యసాయి సేవా సమితి ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సత్యసాయిబాబా ఆశీస్సులతో వ్యవసాయ రంగం పాడి పంటలు సంవృద్ధిగా ఉండాలని కోరారు. సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో సీతారామ ప్రాజెక్ట్ కల సహకారమైందని అన్నారు. శ్రీసత్యసాయిబాబా ఆశీస్సులలు అందరికి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రే పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుధాకర్‌రావు, సత్యసాయి సేవా సమితి సభ్యులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, శ్రీరామన అచ్యుత్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు, సెక్రటరీ అబ్బూరి రమేష్, నూకల శ్రీనివాసరావు, ఏపూరి రాజారావు, నూకల అన్నపూర్ణ, రాయల అన్నపూర్ణ, రంగా వాసవి, వజినేపల్లి సునీత, సభ్యులు పాల్గొన్నారు.

## మేడా రాణికి నివాళులు అర్పించిన టిపిసిసి కార్యదర్శి కట్ల

*వైరా, జనవరి24,ప్రభాతవార్త:*



వైరా మండలం వికుటప్పలమడక గ్రామానికి చెందిన మేడా రాణి నిన్న అనారోగ్యంతో మృతి చెందారు. పార్థివదేహాన్ని శుక్రవారం టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుమారుడు రంజిత్, సంపత్‌లకు మనోధైర్యాన్ని కల్పించి మేడా రాణి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, కట్ల నాగరాజు, రాయల రమేష్ తదితరులు ఉన్నారు.

## తెలుగుదేశం క్యాలెండర్ ఆవిష్కరణ



*కారేపల్లి, జనవరి24 : ప్రభాతవార్త*
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రంతో కూడిన 2025 వ సంవత్సరం క్యాలెండర్ ను పార్టీ నాయకుడు వేములూరి కోట చారి ఆధ్వర్యంలో శుక్రవారం పేరుపల్లిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోట చారి మాట్లాడుతూ ఎన్టీఆర్ చిత్రపటంతో ప్రతి సంవత్సరం క్యాలెండర్లు ముద్రించి పంపిణీ చేయడం జరుగుతుందని అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా క్యాలెండర్లను ప్రజలకు, అభిమానులకు అందజేయనున్నామన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం రాజకీయాలలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిందన్నారు. నేడు ఎంతమంది పాలకులు వచ్చినా ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను పేరు మార్చి పెడుతున్నారని అన్నారు. ఇటీవల కాలంలో విస్తృతంగా జరిగిన తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమానికి వచ్చిన స్పందన చూస్తుంటే భవిష్యత్తులో పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎటుకూరి శ్రీనివాస్, పులకాని శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ మధ్యాహ్నపు శ్రీను, మల్లెల సర్వయ్య, ప్రవీణ్, వీరబాబు, పవన్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు తెలిపిన మున్నూరు కాపు సంఘం నాయకులు

*కారేపల్లి, జనవరి24 ప్రభాతవార్త*




రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్రకు సింగరేణి మండలం మున్నూరు కాపు సంక్షేమ సంఘం నాయకులు శుక్రవారం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మంలోని వద్దిరాజు రవిచంద్ర నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛ అందజేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గమ్మిడి నరసింహారావు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం అభివృద్ధి చెందేందుకు పలు విషయాల గురించి చర్చించామన్నారు. పార్టీతో సంబంధం లేకుండా మండలానికి సైతం కొన్ని నిధులు కేటాయించాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల సురేష్, జిల్లా నాయకులు అడవు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## మానియాకు మండల నాయకులు నివాళి

*కారేపల్లి, జనవరి24 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని సీతారాంపురం మాజీ ఎంపీటీసీ భానోత్ రమేష్ తండ్రి భానోత్ మాన్యాకు శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. సీతారాంపురం గ్రామంలో జరిగిన మాన్య దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో సొసైటీ డైరెక్టర్ బానోత్ హిరలాల్, ఉసిరికాయలపల్లి మాజీ ఎంపీటీసీ మూడ్ జ్యోతిమోహన్, నాగండ్ల జగన్, అజ్మీర ఈర్య, గౌస్ పాషా, హిరలాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాణి భౌతిక ఖాయానికి పువ్వాళ్ళ నివాళులు

*వైరా, జనవరి24,ప్రభాతవార్త:*
వైరా మండల దిశ దినపత్రిక రిపోర్టర్ మేడా సంపత్ మాతృమూర్తి



మేడా రాణి అనారోగ్య కారణంగా చికిత్స పొందుతూ మరణించారు. వారి భౌతికఖాయానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, వైరా రిజర్వాయర్ ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ యడ్లపల్లి వీరయ్యచౌదరి, బోళ్ళ గంగారావు, పాలేటి నర్సింహారావు, వైరా నియోజకవర్గ యూత్ కమిటి చైర్మన్ బిడికె.రత్నం, మచ్చా వెంకటేశ్వరరావు(బుజ్జి), శీలం చంద్రశేఖర్‌రెడ్డి, ఫణితి సైదులు, పోలా శ్రీనివాసరావు, మొక్కా గోపాలకృష్ణ, కడియాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోండి

*కారేపల్లి, జనవరి24 ప్రభాతవార్త*
గతంలో పెట్టుబడి సహాయం వచ్చిన రైతుల బ్యాంక్ ఎకౌంట్ నెంబర్ల లో ఏవైనా మార్పులు ఉంటే చేసుకోవచ్చని నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు తెలంగాణ ప్రభుత్వం అందజేయనున్న రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సింగరేణి మండల వ్యవసాయ అధికారి భట్టు అశోక్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం జనవరి ఒకటో తేదీ వరకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులందరూ వ్యవసాయ పెట్టుబడి ఆర్థిక సహాయం కోసం ఆయా క్లస్టర్ల పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలన్నారు. నూతనంగా దరఖాస్తు చేసుకునే రైతులు పట్టాదారు పాస్ పుస్తకం లేదా డిజిటల్ సంతకం కలిగిన జిరాక్స్, ఆధార్ కార్డు, బ్యాంకు పొదుపు ఖాతా, పూర్తిగా నింపబడిన దరఖాస్తు ఫారంలను వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలన్నారు. ఇప్పటికే రైతు భరోసా అందుకుంటున్న రైతులు తమ బ్యాంకు ఖాతాలను మార్చుకోవాలనుకుంటే సంబంధిత ఫారం పూర్తి చేసి ఆయా క్లస్టర్ల పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలన్నారు. ఈ సంవత్సరం జనవరి ఒకటో తేదీ వరకు భూభారతి (ధరణి) పోర్టల్ లో ఉన్న డేటా రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం అందించేందుకు భూ పరిపాలన కమిషనర్ నుంచి పొందబడిందన్నారు. డిజిటల్ సంతకమైన రైతులు అర్హులుగా ఉంటారని పేర్కొన్నారు. గతంలో రైతుబంధు పొందిన రైతులు దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని తెలిపారు. నూతన పట్టాధార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు ఇవ్వాలి

*కారేపల్లి జనవరి 24 ప్రభాతవార్త*
రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల మంజూరీలో అర్హులైన లబ్ధిదారులకు అందించాలని టిఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు గౌసుద్దీన్ అన్నారు. . కారేపల్లి లో శుక్రవారం మాట్లాడుతూ, పేదలు, అతినిరుపేదలైన ప్రజలకు నివాసం ఉండుటకు ఇండ్లులేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అటువంటి వారికి సహాయం చేస్తామని ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి వాగ్దానం చేసి, అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విధి విధానాలను పాటించడం లేదని అన్నారు. అర్హులకు అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పథకాలను అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు తమకు దగ్గరగా ఉన్న



బంధు వర్గాలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మంజూరు చేసే విధంగా పైరవీలు చేస్తున్నారని నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా పాలనలో దరఖాస్తులు స్వీకరించిన తర్వాత,వాటి ప్రకారంగా లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాలను అర్హులకు చెందే విధంగా అధికారులు పర్యవేక్షణ చేయాలని వారు డిమాండ్ చేశారు. సంబంధం లేని పైరవీకారులు జోక్యం చేసుకొని పథకాలన అర్హులకు చెందకుండ చేయడం సరైనది కాదని, గ్రామ సభలలో అధికారులు కట్టుదిట్టమైన పద్ధతులలో నిర్వహించాలని, పైరవీకారులను గ్రామసభలలోకి రానివ్వకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అర్హత కలిగిన నిరుపేదలు ఉన్నప్పటికీని, సంక్షేమ పథకాలను అధికారులు ఎంపిక చేయటంలో అవకతవకలు జరిగితే తక్షణమే వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# నేడు సాయిస్ఫూర్తి కళాశాల లో టాలెంట్ పరీక్ష

*సత్తుపల్లి జనవరి 24 ప్రభాతవార్త*

మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల వారి ఆధ్వర్యంలో సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గం మరియు కల్లూరు తల్లాడ వైరా స్థాయిలోని అన్నిప్రభుత్వ మరియు ప్రవేట్ ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం కళాశాలల విద్యార్థినీ,విద్యార్థులకు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల క్యాంపస్ లో మాక్ నితిశిదినిగి2025 పరీక్ష నిర్వహించటం జరుగుతుందని కళాశాల సెక్రటరీ కరెస్పాండంట్ శ్రీ దాసరి.ప్రభాకర్ రెడ్డి గురువారం పత్రిక ప్రకటనలో తెలియజేయసారు. సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం,కళాశాల ఫ్యాకల్టీ మెంబర్స్ మరియు సిబ్బంది వ్యయప్రయాసలతో నేటి విద్యార్థినీ,విద్యార్థులను టెక్నికల్ విద్య పై అవగాహన కల్పించాలనే పట్టుదలతో ఈ మాక్ నితిశిదినిగి2025 ప్రవేశ పరీక్షను ఆబ్జెక్టివ్ (బహూళైచ్ఛిక)విధానంలో నిర్వహించటం జరుగుతుంది. పరీక్ష విధానం గణితం80 బిట్స్, రసాయన శ్రాస్త్రం 40 బిట్స్, భౌతిక శాస్త్రం 40 బిట్స్, మొత్తం: 160 బిట్స్ 160 మార్కులు, 160 నిమిషాలుగా ప్రవేశ పరీక్ష నిర్వహించబడునని కళాశాల మాక్ నితిశిదినిగి



2025 ప్రవేశ పరీక్ష కన్వీనర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి తెలియజేశారు. మొత్తం 6 మండలాల్లో అన్ని ఇంటర్మీడియట్ కళాశాలలు గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం ఇంటర్మీడియట్ కళాశాలలు, గవర్నమెంట్ తెలుగు మీడియం ఇంటర్మీడియట్ కళాశాలలు, ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం ఇంటర్మీడియట్ కళాశాలలు, ప్రైవేట్ తెలుగు మీడియం ఇంటర్మీడియట్ కళాశాలల్లో విద్యార్థినీ,విద్యార్థులకు హాజరు కావచ్చునని తెలిపారు. ఈ పరీక్ష తేదీ ఈనెల 25 శనివారం రోజు ఉదయం గం:930 నిమిషాలకు కళాశాల సెమినార్ హాల్ లో జరుగును. ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థినీ, విద్యార్థులకు తగిన ప్రోత్సహం ఇవ్వబడునని తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి సెల్ నెంబర్:9963084558,9642621363 గారిని సంప్రదించగలరు.పరీక్షకు హాజరు అయిన విద్యార్థినీ,విద్యార్థులకు ఇంటర్మీడియట్ అనంతరం పై కోర్స్ లకు సంబంధించిన విషయాలపై అవగాహన కల్పిస్తారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి గారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పూర్తివడంతోనే ఏ విభాగంలో చదువు కొనసాగించాలా అన్నఆలోచన విద్యార్థుల్లో మొదలుతుంది.ఇంటర్మీడియట్ తోనే ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే సదవకాశం కోర్సుల ద్వారా లభిస్తుంది. చిన్నవయస్సులో ఉద్యోగంలో స్థిరపడాలనుకునేవారు, ఇంజనీరింగ్ గా ఎదగాలనుకునే విద్యార్థులకు బీటెక్కోర్సులు మంచి వేదికగా నిలుస్తున్నాయి. ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ముందుంటున్నారని అంతేకాదు బీటెక్ పూర్తి చేసిన విద్యార్థులకు ఇంజనీరింగ్ పూర్తి ఐన వెంటనే జాబ్ రావడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ శ్రీ దాసరి ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ సాయిస్ఫూర్తి ట్రస్ట్ వారు ఇటువంటి ప్రతిభను వెలికితీయడం కోసం తగిన తోడ్పాటును అందిస్తుదని చెప్పారు.

# సి.హెచ్.పి కి వెళ్లే రోడ్డు నూతనంగా ఏర్పాటు చేయండి

*సత్తుపల్లి జనవరి 24 ప్రభాతవార్త*

కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు స్థానిక సత్తుపల్లి పట్టణం నుండి జే.వి.యర్ సి.హెచ్.పి లో విధులు నిర్వహించే ఉద్యోగులు తమ విధులకు వెళ్లే రోడ్డు మార్గం జాతీయ రహదారి మార్గం ద్వారా వెళ్లవలసి వస్తుందని జే.వి.ఆర్ సి.హెచ్.పి ఉద్యోగుల డ్యూటీకి వెళ్లే రోడ్డు మార్గం నూతనంగా ఏర్పాటు చేయాలని డీ.జీ.ఎం సోమశేఖర్కి ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ పోగుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు.జాతీయ రహదారిపై నిత్యం



అనేక భారీ వాహనాలు ప్రయాణిస్తున్నడం వల్ల యాక్సిడెంట్స్ జరిగి ఉద్యోగులు తమ ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని విధులకు హాజరుకావడానికి ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు.జే.వి.ఆర్ సి.హెచ్.పి ఉద్యోగులు డ్యూటీకి వెళ్లే రోడ్డు మార్గం విషయమై పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని డి.వై.జి.ఎం హామీ ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు రమేష్ , రామకృష్ణ , మురళి , హుస్సేన్ , సతీష్ రెడ్డి , చార్లెస్ , మోహన్ , శ్రీనివాస్ , అశోక్ , తిరుమల్ రెడ్డి , యశ్వంత్ రెడ్డి , గుండె రమేష్ , రవిచంద్ర , కృష్ణ , దుర్గ , కళ్ళ మధు , కళ్యాణ్ , హరి , రత్న కుమార్ , కిరణ్ , రోహిత్ , అరుణ్ లాల్ ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన సండ్ర



*తల్లాడ, జనవరి 24, ప్రభాతవార్త*

సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శుక్రవారం తల్లాడ మండలంలో పలు కుటుంబాలను పరామర్శించారు. బాలపేట మాజీ సర్పంచ్ కోసూరి వెంకట నరసింహారావు తండ్రి వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న సండ్ర ఆ కుటుంబాన్ని పరామర్శించి వీరయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే బీఆర్ఎస్ ఎస్సీ సెల్ యవజన నాయకులు గొడ్ల వీరయ్య తండ్రి మోసయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి మోసయ్య చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్, నాయకులు వజ్రాల రామిరెడ్డి, సివిఆర్, సంఘసాని శ్రీను, తేళ్ళూరి రఘు, జి. శివ, పులి కృష్ణయ్య, నంద్యాల పుల్లయ్య, చిట్టెం నరసింహారావు, వీరయ్య, నాగేశ్వరరావు, నరసింహారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు పెనుభారంగా మారిన కోడిగుడ్డు




*తల్లాడ, జనవరి 24, ప్రభాతవార్త*

గత 22 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులకు కోడిగుడ్డు రేటు పెరిగి పెనుభారంగా మారిందని ఏఐటియూసి రాష్ట్ర కమిటి సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ అన్నారు. మండల కేంద్రమైన తల్లాడలోని మండల విద్యాశాఖ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంఈఓ దామోదర్ ప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన కోడిగుడ్డు ధరకు నిరసనగా ఈ నెల 27వ తేదీన ఒక్కరోజు సర్వే చేసి ఖమ్మం జిల్లా కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికులు నిరసన తెలియజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకురాలు తాళ్ళూరు లక్ష్మి, ఇజ్జగాని వెంకటమ్మ, ఇనపనూరి సాయమ్మ, ఎక్కిరాల మరియమ్మ, భాగ్యవతి, ఆదర్శ, రావేలు, తిరుమలమ్మ, వెంకట్, నరసింహ, సరోజిని, నేలమ్మ, టి. రాణి, కనకమ్మ, నక్షత్రం, బోద జాని, నరసమ్మ, లక్ష్మీనరసింహ, దవలాబి, నాగూర్‌బి, ఇనపనూరు సీతారాములు, పద్మ తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## డ్రైవర్లను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత

*సత్తుపల్లి జనవరి 24 ప్రభాతవార్త*

విది నిర్వాణలో ఉన్న డ్రైవర్లను ప్రతి ఒక్కరు గౌరవించాలని సత్తుపల్లి



ఎమ్ వి ఐ శ్రీనివాసరావు, పోలీస్ సిఐ టి కిరణ్, సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి లు కోరారు. శుక్రవారం సత్తుపల్లి డిపోలో డ్రైవర్స్ డే వేడుకలు డిపో మేనేజర్ యు రాజలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం డ్రైవర్ లందరికీ గులాబీలు అందజేస్తూ డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. డ్రైవర్లను గౌరవించాలని, అంకితభావంతో పనిచేస్తూ వారి గమ్య స్థానాలకు భద్రంగా చేరవేస్తున్న డ్రైవర్లందరికీ డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిపో గ్యారేజీలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ డ్రైవర్లు అప్రమత్తతతో వ్యవహరించడం వల్లనే ప్రమాదాల నివారణ జరుగుతుందని వక్తలు డ్రైవర్లను కొనియాడారు. డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ దేశంలో ప్రమాదాల సగటును తగ్గించడంలో డ్రైవర్లు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని ఆమె అన్నారు. సరియైన నిద్ర, అప్రమత్తతతోనే ప్రమాదాలను నివారించవచ్చునని ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి అన్నారు. అనంతరం సత్తుపల్లి డిపోలో 20 సంవత్సరాలుగా ప్రమాద రహిత డ్రైవర్లుగా గుర్తింపు పొందిన డ్రైవర్లు అబ్దుల్ గఫార్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన మెకానిక్ అమర్నాథ్ను , శ్రామిక్ మహేంద్ర లను ఎ. ు న ు ం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి తో పాటు అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ చిలువేరు సాహితి, టి ఐ శ్రీ సుబ్బారావు, కాంతారావు, బాలస్వామి, నిజూతీ మెంబర్స్ సైదా రెడ్డి, పద్మావతి, ఏడీసీలు, సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నా క్లైంట్ అయిన షేక్ రంజాన్ తండ్రీ : లేటు . మదార్ సాహెబ్. ఖమ్మం జిల్లా .సత్తుపల్లి మండలం , సిద్ధారం రోడ్డు వాస్తవ్యులు అనువారు ది.28-10-2004 న ఈ దిగువ తెలుపబడిన షెడ్యూల్ దాఖల ఆస్తిని మొహమ్మద్ షాజహాన్ బేగం భర్త: మొహమ్మద్ దస్తగిర్ అలీ , నివాసము : సత్తుపల్లి పట్టణము మరియు సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా అను వారి నుండి సత్తుపల్లి ఎస్ ఆర్ ఓ వారి వద్ద విక్రయ దస్తావేజు నెంబరు. 1358/2004 ద్వారా క్రయము పొంది ఉన్నారు. సదరు మొహమ్మద్ షాజహాన్ బేగం,భర్త : దస్తగిరి అలీ అనువారు ది.20-02-1993 తేదీన ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండలం సత్తుపల్లి వాస్తవ్యులు అయిన గాదె వెంకటరామయ్య గారి కుమారుడు గాదె నాగయ్య మరియు గాదె నాగయ్య గారి కుమారుడు గాదె గణేష్ అనువార్ల నుండి ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని విక్రయ దస్తావేజు నెంబర్ 996/1993 SRO సత్తుపల్లి ద్వారా క్రయము పొంది ఉన్నారు. సదరు ఆస్తిని పైన తెలుపబడినటువంటి గాదె నాగయ్య తండ్రి: వెంకటరామయ్య అనువారికి వరుసకు తాతగారు అయిన స్వర్గీయ గాదె అప్పయ్య గారి పేరుతో పట్టా ఉండబడి వారి తదనంతరము వారసత్వపు హక్కురీత్యా గాదె వెంకట రామయ్య గారి వాటాకు రాబడి ,వారి తదనంతరము వారసత్వపు హక్కురీత్యా గాదె నాగయ్య మరియు వారి అన్నదమ్ములకు చెందియుండి తద్వారా వారసత్వపు అన్నదమ్ముల భాగరీత్యా గాదె నాగయ్య గారి వాటాకు రాబడి , వారి స్వాధీన యాజమాన్య అనుభవ హక్కుభుక్తములో ఉన్నటువంటి ఆస్తిని పైన తెలిపిన విక్రయ దస్తావేజు నెంబరు 996/1993 ద్వారా మొహమ్మద్ షాజహాన్ బేగం అనువారు క్రయము పొంది ఉన్నారు. కావున నా క్లైంట్ అయిన షేక్ రంజాన్ తండ్రి మదార్ సాహెబ్ అనువారికి విక్రయ దస్తావేజు నెంబరు 1358/2004 ద్వారా సర్వహక్కులు కలిగి ఉన్నవని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునైనది. దిగువ తెలుపబడిన అట్టి ఆస్తిపై ఎవరికి అయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల ఈ నోటీసు ఇచ్చిన వారం రోజుల లోపల తెలియ పరచగలరు. పైన తెలిపిన విధముగా ఈ నోటీసు ఇచ్చిన వారం రోజుల లోపల ఎటువంటి అభ్యంతరములు రాని ఎడల దిగువ తెలుపబడిన ఆస్తికి నా క్లైంట్ అయిన షేక్ రంజాన్ , తండ్రి : లేటు మదార్ సాహెబ్ అనువారికి సర్వహక్కులు ఉండబడినవని భావించవలసి వస్తుంది.

**షెడ్యూల్ దాఖల ఆస్తి:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం , సత్తుపల్లి గ్రామ రెవెన్యూ రికార్డు దాఖల సర్వే నెంబరు152/ ఇ దాఖల 369 చదరపు గజములు కలిగిన నీవేసన స్థలమునకు హద్దులు:

**తూర్పు :** జల్లిపల్లి చక్రధర రావు గారి ప్రహరీ గోడ

**పడమర:** పుచ్చకాయల లక్ష్మి చక్రపాణి గారి స్థలము

**దక్షిణం:** దిర్శాల వేణు గారి భూమి.

**ఉత్తరం:** నాలుగు గజముల వెడల్పు గల దారి.

**ఇట్లు**

కొండపల్లి విజయ్ కుమార్, అడ్వకేట్ నోటరీ సత్తుపల్లి, ఖమ్మం జిల్లా . సెల్ :9346962044.

## అన్నారుగూడెం హైస్కూల్లో జాతీయ బాలికల దినోత్సవం



*తల్లాడ, జనవరి 24, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సత్యవతి హాజరై మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, బాలికలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెడ్మాస్టర్ గిరిజ, టీచర్లు కోపెల మీనాకుమారి, కోటేశ్వరి, నర్సమ్మ, ఇస్నేపల్లి ఇన్నర్స, విద్యార్థినీలు, చిన్నారులు పాల్గొన్నారు.

## అడవిమల్లేలలో జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు



*పెనుబల్లి, జనవరి 24, ప్రభాతవార్త*

జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని అడవిమల్లేల సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల నందు బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు తీసుకోవాల్సిన పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రత, భద్రత జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, ఎంపిహెచ్ఎన్. సుగుణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, అనురాధ, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్ రాణి తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు సొసైటి వద్ద ఎరువుల కోసం ఎదురుచూపులు



*కల్లూరు, జనవరి 24, ప్రభాతవార్త*

కల్లూరు మండలం చెన్నూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో రైతులు యూరియా కట్టల కోసం పడిగాపులు కాస్తూ సకాలంలో ఎరువులు అందించాలని శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాదాల వెంకటేశ్వరరావు, జాలా అప్పారావు, కిలారు నగేష్, మట్టూరి స్టాలిన్‌లు మాట్లాడుతూ సొసైటి పరిధిలో ఆరు గ్రామాలలోఏడు వేల పైబడి రైతులు ఉన్నారని, 20 వేలకు పైబడి వరి పంట సాగు చేస్తున్నామని సకాలంలో సొసైటీ అధికారులు ఎరువులు అందించకపోవడంతో ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డిని కలిసిన బట్టు రాంజీనాయక్

*కామేపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డిని గరిడేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, టీపీసీసీ జాయింట్ కో ఆర్డినేటర్ బట్టు రాంజీ నాయక్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పాత లింగాలలోని వారి నివాస గృహంలో కలిసి శాలువా కప్పి సత్కరించి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గరిడేపల్లి వాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థానాలు అధిరోహించాలి

## అల్పాహారం కో సం 15 వేలు ఆర్థికసాయం



*కూసుమంచి, జనవరి 24 (ప్రభాతవార్త) :*

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని యువజన కాంగ్రెస్ నాయకులు చెన్ను వెంకటరమణ అన్నారు. చెన్ను వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం వారి కుమారులు చెన్ను రవి, యాదగిరి, వెంకటరమణ శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివే విద్యార్థులకి అల్పాహారం కోసం 15 వేల రూపాయల నగదును ఆర్థిక సాయంగా పాఠశాల బాధ్యులు రేల విక్రమ్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్య సాధన కోసం శ్రమించి సమాజంలో ఆదర్శ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. సాయంత్రం సమయంలో నిర్వహించే ప్రత్యేక తరగతుల్లో విద్యార్థులు ఏకాగ్రతతో చదవడం కోసం ఈ ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. భవిష్యత్తులోను పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ హాఫీజుద్దిన్, శివాలయం కమిటీ చైర్మన్ రేల ప్రదీప్ రెడ్డి, గుండా భూపాల్ రెడ్డి, బెల్లంకొండ కిరణ్, కలీం, లింగారెడ్డి, బుచ్చిరెడ్డి, కందుల వెంకన్న, ఉపాధ్యాయులు సుజాత, అనిత, నూర్జహాన్, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి స్ఫూర్తి ఫౌండేషన్ చేయూత



*కల్లూరు, జనవరి 24, ప్రభాతవార్త*

కల్లూరు మండలం కప్పలబంధం గ్రామానికి చెందిన పేద విద్యార్థి గూడూరు వెంకట నారాయణరెడ్డికి స్ఫూర్తి ఫౌండేషన్ చేయూతనిచ్చింది. వెంకట నారాయణరెడ్డి మహబూబ్‌నగర్ గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్‌లో సీటు సాధించాడు. పేద కుటుంబం కావడంతో మెడిసన్‌కు అయ్యే ఖర్చు భారంగా మారడంతో స్ఫూర్తి ఫౌండేషన్ వారు పరిసర ప్రాంత పేద విద్యార్థులకు చేస్తున్న కార్యక్రమాలు చూసి కప్పలబంధం గ్రామం బీరవల్లి మాధవ్ ప్రోత్సాహంతో ఫౌండేషన్ దాతలు విద్యార్థికి అయ్యే వైద్య విద్యకు అయ్యే పూర్తి ఖర్చు నాలుగు సంవత్సరాలు అందిస్తామని మొదటి సంవత్సరం ఖర్చును శుక్రవారం రూ. 99,000లను స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు విద్యార్థి తల్లికి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు బీరవల్లి మాధవ్, తేళ్ళూరి లాలయ్య, ఫౌండేషన్ వాలంటీర్లు ఉబ్బన బాబూరావు, జెల్ది రామకృష్ణ, మేక రాజేష్, విద్యార్థి కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు ఫౌండేషన్ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామసభ విజయవంతం పట్ల కృతజ్ఞతలు

*కల్లూరు, జనవరి 24, ప్రభాతవార్త*



ఈ నెల 23వ తేదీన వాచ్యానాయక్ తండాలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభను విజయవంతం చేసినందుకు గాను గ్రామ ప్రజలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రియ అభిమాన కాంగ్రెస్ సీనియర్ నాయకలు బానోతు చందూ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం ప్రకటించిన అర్హత జాబితాలో పేరు రాలేదని ఎవరూ కూడా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అసరం లేదని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని, మన గ్రామ అభివృద్ధి కోసం మంత్రి పొంగులేటి శ్రీనన్న సహకారం మనకు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మన గ్రామ, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## భక్తరామదాసు సర్వీస్ సొసైటీ నూతన అధ్యక్షుడుగా ఏటుకూరి వెంకటరామారావు ఎన్నిక



*నేలకొండపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:*

2025 సంవత్సరంకు గాను నేలకొండపల్లి లోని భక్తరామదాసు సర్వీస్ సొసైటీ నూతన చైర్మన్‌గా బోదులబండ గ్రామంకు చెందిన ఏటుకూరి వెంకటరామారావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ నూతన కమిటీ కార్యదర్శిగా గెల్లా వెంకటరమణగుప్తా, ఉపాధ్యక్షుడుగా తెల్లగొర్ల చినలింగస్వామి, కోశాధికారిగా దండా రవీంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శుక్రవారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు భక్తరామదాసు సర్వీస్ సొసైటీ సర్వసభ్య సమావేశం సొసైటీ చైర్మన్ పొన్నగాని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. తొలుత సమావేశంలో ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన భక్తరామదాసు సర్వీస్ సొసైటీ మాజీ అధ్యక్షుడు నెల్లూరి వీరబాబు మృతికి సమావేశం రెండు నిమిషాలు మౌనంగా సంతాపం ప్రకటించింది. అనంతరం, జరిగిన సమావేశంలో 2024 సంవత్సరంకు సంభందించి భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆర్థిక నివేదికను కార్యదర్శి సభ్యులకు చదివి వినిపించారు. ఆతర్వాత, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ కార్యవర్గం చేత భక్తరామదాసు సర్వీస్ సొసైటీ మాజీ అధ్యక్షుడు గెల్లా జగన్‌మోహన్‌రావు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్బంగా భక్తరామదాసు సర్వీస్ సొసైటీ నూతన అధ్యక్షుడు ఏటుకూరి వెంకటరామారావు మాట్లాడుతూ భక్తరామదాసు సర్వీస్ సొసైటీ సభ్యుల సహకారంతో సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని ఆయన చెప్పారు. సర్వీస్ సొసైటీ ప్రతిష్టను మరింతగా పెంపొందించే విధంగా కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, బోదులబండ పిఏసిఎస్ అధ్యక్షుడు అనంత కాశయ్య, ఎన్‌జిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ మాజీ అధ్యక్షులు మచ్చ రఘుపతిరావు, వల్లంచెట్ల భాస్కరరావు, యలమద్ది లెనిన్, కొర్లకుంట నాగేశ్వరరావు, కనపర్తి కోటేశ్వరరావు, వెల్లంపల్లి శ్రీనివాసరావు, సభ్యులు కొత్త రమేష్, ఓరుగంటి నారాయణరావు, దేవరశెట్టి లక్ష్మణరావు, కొత్త వేణుబాబు, బోనగిరి యుగంధర్, మానుకొండ దుర్గారావు, మీసా ముత్తయ్య, కట్టెకోల సుధాకర్, వాసం లక్ష్మయ్య, గంజికుంట్ల వెంకన్న, షేక్.ఖాసీంసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుభరోసాకు దరఖాస్తు చేసుకోండి :

*కూసుమంచి, జనవరి 24 (ప్రభాతవార్త) :*

యాసంగికి సంబంధించి పంట పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసా పథకం జనవరి 26, 2025 నుండి ప్రారంభం కానుందని మండల వ్యవసాయఅధికారిణి రామడుగు వాణి తెలిపారు. 112025 నాటికి కొత్తగా పాస్ బుక్ పొందిన రైతులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని శుక్రవారం ఆమె మండల రైతులను కోరారు. గతంలో రైతు భరోసా పొందుతున్న రైతులు ఈ పథకానికి దరఖాస్తు చేయనవసరం లేదని, రైతు భరోసా అప్లికేషన్ ఫామ్ తో పాటు భూమి పాస్ బుక్ జిరాక్స్ లేదా డిజిటల్ సైన్ అయిన కాపీ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ జతపరిచి సంబంధిత ఏఈఓ కి సమర్పించాలని ఆమె ఈ సందర్భంగా ఓ ప్రకటనలో కోరారు.

## గుర్తుతెలియని శవం లభ్యం

*కూసుమంచి, జనవరి 24 (ప్రభాతవార్త) :*

మండలపరిధిలోని లింగారాంతండా సమీపంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి శవం కలకలం రేపింది. శుక్రవారం సమీప పొలాల రైతులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడకు చేరుకున్న ఎస్సై నాగరాజు పరిశీలించారు. బాగా కుళ్లిన స్థితిలో ఉన్న దేహాన్ని శవపరీక్ష నిమిత్తం తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బాలికలు గొప్ప లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**

**జాతీయ బాలికల దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ**

**జిల్లా కలెక్టర్**



*ఖమ్మం, జనవరి 24, ప్రభాత వార్త :*

బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో బేటీ పడావో బేటి బచావో పోస్టర్లను ఆవిష్కరించారు. బేటీ బచావో బేటీ పడావో కు మద్దతుగా నిర్వహిస్తున్న క్యాంపెయిన్ ఫ్లెక్సీ పై సంతకం చేశారు. జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కొణిజెర్ల మండలం తనికెళ్ళ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థినులు కలెక్టరేట్ కు వచ్చి కలెక్టర్ ను కలిసి, ముచ్చటించారు. కలెక్టరేట్ లోని తన ఛాంబర్ చూడాలని ఆశించిన విద్యార్థినుల కోరిక మేరకు కలెక్టర్ తన చాంబర్ ను చూపించారు. చాంబర్ లో కలెక్టర్లుగా పనిచేసిన వారి జాబితా చూపించి, ఖమ్మం జిల్లాలో అనేక మంది గొప్ప అధికారులు కలెక్టర్లుగా పని చేశారని, ఆర్బిఐ గవర్నర్ గా పని చేసిన సుబ్బారావు సైతం గతంలో జిల్లాలో సేవలు అందించారని తెలిపారు. కలెక్టరేట్ లో సుమారు 62 శాఖలు విధులు నిర్వహిస్తున్నాయని, అధికారులు తమ తమ శాఖల కార్యకలాపాలు చేపట్టడంతో జిల్లాలో అధికార యంత్రాంగం సజావుగా నడుస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు కలెక్టరేట్ లో శాఖలు, కార్యకలాపాల గురించి అవగాహన కల్పించారు. గతంలో బాలికలకు విద్య అవకాశాలు చాలా తక్కువగా ఉండేవని, ఆ పరిస్థితి నేడు మారి, బాలికలకు సమానంగా విద్యా అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని, బాలికలు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. చిన్న వయస్సు లోనే పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఒక్కో మెట్టు ఎక్కుతూ, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. నేటి బాలికలు ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, క్రీడాకారులుగా, వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు . ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిఆర్వో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు, డిఎంసి డిహెచ్ఇడబ్ల్యు ఎస్డీ. సమ్రిన్, అధికారులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## రమణీయంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలం కల్చరల్ ప్రభాత వార్త :*



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం రామయ్య కళ్యాణం రమణీయం జరిగింది. ముందుగా ఆలయ అర్చకులు ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు అనంతరం ఆరాధన సేవా కాలం నిత్య బలిహరణ తదితర పూజా కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించారు. అనంతరం బేడా మండపంలో కొలువుదీరిన లక్ష్మణ సమేత శ్రీ సీత రామ చంద్ర స్వామి వారి ఉత్సవ మూర్తులకు నిత్య కళ్యాణం నిర్వహించారు. పదుల సంఖ్యలో దంపతులు పాల్గొని కళ్యాణం జరిపించుకున్నారు అనంతరం స్వామివారి అంతరాలయంలో మూలవిరాట్ ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## కొత్తగూడెం క్లబ్ సెక్యూరిటీగా కోనేరు పూర్ణచందర్రావు ఎన్నిక

**- తండ్రికి తగ్గ తనయుడి గా పేరుగాంచిన పూర్ణ**

**- స్వర్గీయ కోనేరు నాగేశ్వరరావు నిర్మింప చేసిన కొత్తగూడెం క్లబ్**

*కొత్తగూడెం, జనవరి 24 - ప్రభాతవార్త:*



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యంత పేరుగాంచిన కొత్తగూడెం క్లబ్ సెక్రెటరీగా కోనేరు పూర్ణచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం కొత్తగూడెం క్లబ్ పాలకమండలి నిర్వహించిన సమావేశంలో కోనేరును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మాజీ మంత్రి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని వర్గాల ప్రజలకు ఆప్తుడుగా ఉన్న స్వర్గీయ కోనేరు నాగేశ్వరావు ప్రముఖ పారిశ్రామికవేత్త నవభారత్ యజమాని సహకారంతో కొత్తగూడెం క్లబ్బును నిర్మింపజేయడం జరిగింది. కొత్తగూడెం ప్రాంతంలో రాజకీయ పార్టీల సమావేశాలతో పాటు, అన్ని వర్గాల ప్రజలకు వివాహ వేడుకలకు అందుబాటులో ఉండేది. కొత్తగూడెం క్లబ్ కు తొలుత నాగేశ్వరావు అన్ని తానై నిర్వహించడం జరిగింది. కాలక్రమేణ ఈ కొత్తగూడెం క్లబ్ కు అధ్యక్షులుగా కొత్తగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి ఎవరు ఉన్నప్పటికీ సదరు అధికారి అధ్యక్షులుగా కొనసాగుతూ వచ్చారు. చాలాకాలం ఈ క్లబ్బుకు డాక్టర్ రమేష్ బాబు సెక్రెటరీగా కొనసాగారు. అనివార్య కారణాల కారణంగా డాక్టర్ రమేష్ బాబు క్లబ్ సెక్రటరీ పదవికి రాజీనామా చేయడంతో నూతన సెక్రటరీగా కోనేరు పూర్ణచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోనేరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల రాజకీయ వ్యాపార వర్గాలతోపాటు రాజకీయాలకు అతీతంగా ఉన్న ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# యువత మద్యం సేవించి వాహనాలు నడపరాదు

**డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి24:*




ప్రతిఒక్కరు ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్సు కలిగిఉండాలని, అతివేగంగా, అజాగ్రత్తగా, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపరాదని మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతావారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వెహికిల్ ఇన్సూరెన్స్ కూడా కలిగిఉండాలన్నారు. ఎవరైనా రోడ్డు ప్రమాదభారిన పడితే వెంటనే పోలీసులకు, 108కు సమాచారం అందించాలన్నారు. అవకాశం ఉంటే సమీపంలోని ఆస్పత్రికి తరలించి సహాయపడాలన్నారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్ వలన కుటుంబాలు చిన్నాభిన్నమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ సతీష్‌కుమార్, ఎస్సై మేడా ప్రసాద్, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే మున్సిపాలిటీ నెంబర్ వన్‌గా తీర్చిదిద్దా

## పాలకవర్గ చివరి సమావేశంలో చైర్మన్ మహేష్

*సత్తుపల్లి జనవరి24 ప్రభాతవార్త*




సత్తుపల్లి మున్సిపాలిటీని అభివృద్ధిలో రాష్ట్రంలోని నెంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దానని మున్సిపల్ చైర్మన్ కుసం పొడి మహేష్ అన్నారు. సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం ఈనెల 27 తో ముగిస్తుండటంతో వీడ్కోలు సమావేశం శుక్రవారం కమిషనర్ రవిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో చైర్మన్ మహేష్ మాట్లాడుతూ తన ఐదేళ్ల పదవీకాలంలో మూడేళ్లు కరోనా సమయం కావడంవల్ల ఆ సమయంలో సైతం ప్రజలకు సేవలందించానని ఆయన అన్నారు. మిగిలిన రెండు సంవత్సరాల కాలంలో నాటి ఐటి శాఖ మంత్రి కేటీఆర్ నాటి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య లా సహాయ సహకారాలతో మున్సిపాలిటీనిఅన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని ఈ సందర్భంగా మహేష్ అన్నారు. మున్సిపాలిటీలో 23 వార్డులలో త్రాగునీరు పారిశుధ్యం విద్యుత్తు లాంటి సౌకర్యాలను ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా తోటి కౌన్సిలర్స్ సహకారంతో చేయటం జరిగిందని మహేష్ అన్నారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో సిసి రోడ్లు బీటీ రోడ్లు సైడ్ డ్రైన్స్ తదితర అభివృద్ధి పనులు కౌన్సిలర్లు మరియు ప్రజలుఅధికారుల సహాయ సహకార లాతో చేయటం జరిగిందని ఈ సందర్భంగా మహేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మున్సిపాలిటీ లా అన్నిటికన్నా సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిలో రాష్ట్రంలోని నెంబర్ వన్ గా తీర్చిదిద్దడం జరిగిందని ఈ సందర్భంగా మహేష్ గుర్తు చేశారు. మున్సిపాలిటీలో అభివృద్ధి చేయడానికి ఐదేళ్లపాటు సహాయ సహకారాలు అందించిన పాలకవర్గ సభ్యులకు ప్రజలకు సిబ్బందికి మహేష్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. చివర వీడ్కోలు సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలరాణి కమిషనర్ రవిబాబు మేనేజర్ శ్రీనివాస్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ శ్రీనివాస్ ఏఈ సురేష్ కౌన్సిలర్స్ కొత్తూరు ఉమామహేశ్వరరావుదూదిపాల రాంబాబు గ్రాండ్ మోలాలి అద్దంకి అనీలు షేక్ చాంద్ పాషా ఈరపునేని రాధికా బాబి మట్ట ప్రసాద్ కంటే నాగలక్ష్మి తదితరులు ప్రసంగించిన వారిలో ఉన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ కుసం పూడి మ్దహష్ నుకౌన్సిలర్స్ అందరూ ఘనంగా శాలువాలతో సన్మానించే మెమొంటోను బహుకరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్స్ కో ఆప్షన్ నెంబర్స్ ను అందర్నీ ప్రత్యేకంగా శాలువాలతో సన్మానించి మెమొంటోళ్ల తో బహుకరించారు. మున్సిపల్ పాలకవర్గ సభ్యుల వీడ్కోలుచివర సమావేశం కార్యాలయం ఆవరణలో ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా జరిగింది.



## సీఐని సన్మానించిన ప్రముఖులు



*పాల్వంచ, జనవరి 24 - ప్రభాతవార్త:*

ాల్వంచ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సతీష్‌ను పట్టణ న్యాయవాది పిట్టల రామారావు, రమేష్ రాథోడ్‌లు కలిసి పుష్పగుచ్చాన్ని అందించి అభినందించారు, శుక్రవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన పాల్వంచ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. సతీష్ ను కలిసి శుభాకాంక్షలు సల్వా, బొకేతో సత్కరించారు, ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గద్దల రమేష్, లింగం శ్రీను , కత్తి శ్రీను, సమ్మెట అప్పారావు, శ్రీ లక్ష్మి రెడ్డి, యూత్ కాంగ్రెస్ బండి నాగ రాజు,వీరమళ్ళ గణేష్,తాళ్లూరి సత్యనారాయణ, ఇస్లావత్ రాజేష్ నాయక్, వంకుడోత్ దేవా, ఆవుల మధు,భూక్యా హుస్సేన్ నాయక్ బొల్లం భాస్కర్, ఇజ్జగాని రవి గౌడ్,బోశెట్టి సాంబయ్య, జల్లారాపు నాగేశ్వరావు,ఆటో జోషి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



*పాల్వంచ టౌన్, జనవరి 24 - ప్రభాతవార్త:*

పాల్వంచ ముత్తుట్ మిని ఫైనాన్స్ గోల్డ్ లోన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధి రంగాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముత్తుట్ మినీ ఫైనాన్స్ ఆర్ఎం వేంకటాద్రి మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ ముత్తుట్ మిని ఫైనాన్స్ గోల్డ్ లోన్ మేనేజర్ ఎన్. రమేష్, కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ సిబ్బంది నజీమ్, పాఠశాల ఉపాధ్యాయులు శశికుమార్, అంగన్వాడీ టీచర్ ఉమ, స్థానికులు వీరన్న, రమేష్, బాలాజీ, రఘురామ్ , విజయ్, వినోద్, భద్రియా తదితరులు పాల్గొన్నారు.

## భేటీ బచావో భేటీ పడవో పదేళ్ల సంబురాలు...

### - విద్యార్థినులకు అవగాహన కల్పించిన జడ్జి భానుమతి



*పాల్వంచ టౌన్, జనవరి 24 - ప్రభాతవార్త:*

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడవో 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా వేడుకలు జరిగాయి ..జాతీయ బాలికల దినోత్సవం ని పురస్కరించుకొని పాల్వంచ నవభారత్‌లోని టీజీఎస్‌డబ్ల్యూఆర్‌జేసీలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా లీగల్ సర్వీసెస్



అథారిటీ సెక్రెటరీ, జడ్జి భానుమతి పాల్గొని పిల్లలకు జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఆడపిల్లలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని, ఆడపిల్లలు లేనిదే సమాజం లేదని అలాగే మగవారు కన్న ఆడవారు అన్ని రంగాల్లో ముందంజలో ఉంటున్నారని తెలిపారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణ లత లెనిన మాట్లాడుతూ... బాలల హక్కుల, బాల్య వివహాలు, న్యూట్రిషన్ ఫుడ్ గురించి వివరించారు ఐసిడిఎస్ సీడీపీవో లక్ష్మీపసన్న విద్యార్థులకు బాలిక దినోత్సవ శభాకాంక్షలు తెలిపి బాలల చట్టాలను, బాలల అక్రమ రవాణా , హెల్ప్ లైన్ నంబర్స్ వాటి గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ సభ్యులు నిరంజన్, ఐసీడీఎస్ సూపర్వైజర్లు రమాదేవి, దీప, సుధతి, కవిత. మాధవి,రత్న కుమారి,అశోక మాలతి, డీఎల్ఎస్ఏ మెంబర్ సాధిక్ పాషా డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ హరికుమారి, సిబ్బంది, మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ సంతోష రూప , జెండర్ స్పెషలిస్ట్ జహేద, సాహితి, స్వాతి, అకౌంటెంట్ ప్రియాంక, సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటర్ శుభ శ్రీ, రాజమని, సునీత, శారద, వెంకట లక్ష్మీ, మరియు, పాఠశాల ఉపాద్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## పిఆర్‌సి అమలు చేయాలి



*వైరా, జనవరి24,ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వైరా మండల శాఖ ఆధ్వర్యంలోపెన్షనర్స్‌డే పి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత దశాబ్దకాలంగా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పట్ల ఉదాసీనంగా ఉంటుందని ప్రభుత్వాలు మారినా నేటికి సమస్యలు పరిష్కారం కాలేదని వెంటనే రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయాలని



కోరారు. జిల్లా కార్యదర్శి వేణు మాట్లాడుతూ గత మార్చి నుండి రిటైర్డ్ అయిన రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన రిటైర్మెంట్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం సరైంంది కాదని, వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశానికి విశిష్ట అతిథిగా హాజరైన రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ ఉపాధ్యక్షులు బొర్రా రాజా మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు అవసరమైన అన్ని రకాల సహకారం తను అందిస్తానని అన్నారు. మరో విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మన జిల్లా రాష్ట్ర మంత్రులతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో మధిర యూనిట్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, తల్లాడ అధ్యక్షులు శేషభూషణం, నేలకొండపల్లి అధ్యక్షులు రంగారావు, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ పాల్గొన్నారు. అనంతరం సీనియర్ పెన్షనర్స్‌ను ఘనంగా సన్మానించారు.

## రెండు మోటార్ సైకిళ్ళు ఢీ. నలుగురికి గాయాలు

*కామేపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:*

రెండు మోటార్ సైకిళ్ళు ఢీకొని నలుగురు వ్యక్తులు గాయపడిన సంఘటన కామేపల్లి మండలం తాళ్ళగూడెం తిరుపతమ్మ తల్లి దేవాలయం సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు స్దానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి... ఖమ్మం నుంచి కారేపల్లి వెలుతున్న మోటార్ సైకిల్ ఎదురుగా వస్తున్న మరో మోటార్ సైకిల్ ఢీకొన్నాయి.దీంతో కారేపల్లి క్రాస్ రోడ్డుకు చెందిన పాష, కారేపల్లికి చెందిన బి.ప్రవీణ్, మరో ఇరువురు గాయపడ్డారు.వారికి ప్రథమ చికిత్స నిర్వహించి 108 సిబ్బంది మెరుగైన వైద్యం కోసం ఖమ్మం వైద్యశాలకు తరలించారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి..

*పాల్వంచ, జనవరి 24 - ప్రభాతవార్త:*

వసతి గృహాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యమిచ్చి, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని రాష్ట్ర పౌరసరఫరాల కార్యదర్శి, మత్స్యశాఖ డైరెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సీనియర్ ఐఏఎస్ అధికారుల సోషల్, మైనారిటీ, బీసీ, గిరిజన సంక్షేమ హాస్టల్లో రాత్రి తనిఖీ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం జిల్లాలో పాల్వంచలో బొల్లోరి గూడెం లో ఉన్నటువంటి టీజీ ఎంఆర్ఎఫ్ వసతి గృహం , తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల కళాశాల ను తనిఖీ చేశారు వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె వసతి గృహాల గదులను పరిశీలించారు. అనంతరం స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన బియ్యం ఆహార పరిశీలించారు. కిచెన్ షెడ్ లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం తయారిని పరిశీలించి వంటకు పరిశుభ్రమైన నీటిని వినియోగించాలని మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. విద్యార్థులతో మమేకమై ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం ఆమె సిబ్బంది యొక్క హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం డాక్టర్ ప్రియాంక అల ఐఏఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్ళు, పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజనం, అల్పాహారం కలుషితం కాకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భోజనం వండడానికి ముందే ప్రతీ రోజు క్రమం తప్పకుండా ఆహార పదార్థాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, నాసిరకం, నాణ్యతా లేమితో కూడిన పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని ఆదేశించారు.సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసినట్లైతే తహశీల్దాం కు సమాచారం అందించాలని, వాటి స్థానంలో నాణ్యమైన సరుకులు కేటాయించేలా చర్యలు తీసుకుంటారని కలెక్టర్ సూచించారు. విద్యార్థిని, విద్యార్థులకు అందించే భోజనం విషయంలో నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఏ చిన్న



ఫిర్యాదు వచ్చినా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.ప్రతిరోజూ ఉపాధ్యాయులు వంతుల వారీగా ఆహార పదార్థాల నాణ్యతను తప్పనిసరి పరిశీలించాలని ఆదేశించారు. కాగా, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, వసతి గృహాల్లో నీటి వసతి, మరుగుదొడ్లు వంటి కనీస మోలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలలో మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు,, పాల్వంచ ఎంఆర్ఓ వివేక్ మున్సిపల్ కమిషనర్ సుజాత తదితరులు పాల్గొన్నారు





# దరఖాస్తుల స్వీకరణకే పరిమితమైన కాంగ్రెస్ ప్రభుత్వం

## భద్రాద్రిజిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు.

అశ్వాపురం టౌన్, ప్రభాతవార్త, జనవరి24.

ఇందిరమ్మ ఇండ్ల సెలక్షన్ లిస్ట్ అంతా తప్పుల తడక అని అర్హులైన చాలామందికి ఇండ్లు కేటాయించలేదు అని కాంగ్రెస్ పార్టీ ఏడాది గా దరఖాస్తులను స్వీకరిస్తూ టైంపాస్ పాలన చేస్తు జనాలను గోసపెడుతుందని అశ్వాపురం మండల కేంద్రంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో రేగా కాంతారావు అన్నారు. ఈ విలేకరుల సమావేశం లో రేగా కాంతారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజాపాలన పేరిట స్వీకరించిన దరఖాస్తులు ఏమయ్యాయని, ఇటీవల నిర్వహించిన కులగణన సర్వే పేరిట స్వీకరించిన డేటా ఏమైందని, ఏడాదికాలంగా ఎన్ని ప్రజాపాలన అప్లికేషన్లు పరిష్కరించారో చెప్పకుండా మళ్లీ ప్రజా పాలన దరఖాస్తుల పేరిట గ్రామ సభలు నిర్వహించి ఏం చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొత్తలో ప్రజాపాలన పేరిట దరఖాస్తులను స్వీకరించి వాటిలో ఏ ఒక్కరి అప్లికేషన్ అయిన



పరిష్కరించకుండా అటకెక్కించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసిన వారికి రేషన్ కార్డులను ఇచ్చిందని ఆయన ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ సర్కార్ రైతు రుణమాఫీ కొందరికే చేసి రుణమాఫీ కాని రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో తిరిగేలా చేసిందని సంబంధిత వివరాలతో అప్లికేషన్ లు తీసుకొని నేటికీ అనేకమంది రైతులకు రుణమాఫీ చేయకుండా గోసపెడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే బాహాటంగా ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు, శ్రేయోభిలాషులకే పథకాలు ఇస్తామని బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నప్పుడు దరఖాస్తుల స్వీకరణ ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఇది కేవలం రాబోయే లోకల్ ఎలక్షన్ ను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న నయా డ్రామా మాత్రమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంగా ప్రజల సమస్యలను పరిష్కరించకుండా దరఖాస్తుల స్వీకరంతో టైంపాస్ పాలన కొనసాగిస్తుందని ఆయన ఈ సందర్భంగా తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్, సీనియర్ నాయకులు ఈదర సత్యనారాయణ, జాలే రామకృష్ణారెడ్డి, కందుల కృష్ణార్జునరావు, సూదిరెడ్డి గోపిరెడ్డి, వెన్న అశోక్ ,మండల మహిళా అధ్యక్షురాలు తోకల లత, మాజీ ఎంపీటీసీలు కందుల దుర్గాభవాని, తాటి పూజిత, చిలక వెంకటరమయ్య, పాపారావు, సుధీర్, దుర్గాప్రసాద్, గణేష్, వెంకటరమణ, గద్దల రామకృష్ణ, రామారావు, వెంకటేశ్వర్లు, నజీర్ సోను, ఈశ్వర్, చల్లా రాజేష్, శ్రీను, రాజు, డాక్టర్ బాబు, సురేష్, లోహిత్, తదితర నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఘనంగా ఐఎన్టీయూసీ కార్యాలయం ప్రారంభం

బూర్గంపహాడ్, జనవరి 24,(ప్రభాతవార్త) :



బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక లో ఐఎన్టీయూసీ ఎన్నికల కార్యాలయాన్ని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయంవెంకటేశ్వర్లు, తెలంగాణ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్యలు ప్రారంభించారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు, ఐటిసి ఐఎన్టియుసి గౌరవ సలహాదారులు ఐఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం వెంకటేశ్వర్ రెడ్డి ఐటిసి ఎన్ టి యు సి అధ్యక్షుడు గోనె రామారావు, ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జెండా ఆవిష్కరించారు. ఎన్నికల కార్యాలయం ప్రారంభించారు. సీతయ్య చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు

# రసాభసగా గ్రామస భఇందిరమ్మ ఇళ్లు అందరికి మంజూరు చెయ్యాలి

## అధికారులను నిలదీసిన లబ్ధిదారులు

చర్ల: జనవరి 24, ( ప్రభాతవార్త )



ఇందిరమ్మ ఇళ్లు రైతు బరోసా రేషన్ కార్డుల ఎంపిక పక్రియలో స్థానిక పంచాయతీ కార్యాలయ అవరణలో శుక్రవారం జరిగిన గ్రామసభ రసభసాగా జరిగింది. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పారదర్శకంగా జరగాలని అర్హులైన వారికే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని అందోళన చేసారు. దీంతో అధికారులు అర్హులైన అభ్యర్ధులను ఎంపిక పక్రియ జరిగిందని ఎవరికీ ఇళ్ల కేటాయింపు ఇంకా జరగలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాసరావు ఎంపిడివో ఈదయ్య పంచాయతీ సెక్రటరీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో 20,000 మంది భక్తులతో విష్ణు పారాయణం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :

దక్షిణ అయోధ్యగా ఖ్యాతి పొందిన భద్రాచలంలో ఫిబ్రవరి 8 భీష్మ ఏకాదశి, శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర జయంతి సందర్భంగా భద్రాచలంలో శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో సుమారు 20 వేల మందికి పైగా విరాట్ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం నిర్వహించనున్నారు. భీష్మ ఏకాదశి : భీష్మ ఏకాదశి అనగా భారతంలో ముత్తాత అయిన భీష్ముడు విష్ణు సహస్రనామ స్తోత్రం( విష్ణువు కి అంకితం చేయబడిన వేయి పేర్లు ) పాండవులకు వెల్లడించినట్లుగా మహాభారతంలో జరిగిన మహా యుద్ధం తర్వాత భీష్ముడు అంపశయ్యపై పడి ఉండగా విష్ణు యొక్క వెయ్యి పేర్లను వెల్లడించాడు. విష్ణు సహస్రనామ స్తోత్రము విష్ణువు యొక్క అవతారమైన శ్రీకృష్ణుని సమక్షంలో భీష్ముడు పాండవులకు వెల్లడించాడు. విష్ణు సహస్రనామ స్తోత్రం వింటే మోక్షం కలుగుతుందని భక్తుల నమ్మకం ఇలాంటి పవిత్రమైన రోజుని భీష్మ ఏకాదశి అని భారతదేశ సనాతన హిందూ ధర్మం వెల్లడించింది.



# ఊరు ఊరా ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ది

## బిఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారాలు మానుకోవాలి

అశ్వాపురం టౌన్, ప్రభాతవార్త, జనవరి 24.

అర్హులందరికీ పథకాలు అందిస్తాం, రేషన్ కార్డులు జారీ నిరంతర ప్రక్రియ, ఇందిరమ్మ ఇండ్ల లిస్ట్ ఫైనల్ కాదు. అది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు లిస్ట్ మాత్రమే. లిస్ట్ లో రానివాళ్ళు తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒరుగంటి రమేష్ తెలిపారు. అశ్వాపురం లో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ లిస్ట్ లో వచ్చి అర్హత కల్గిన వారిలో అట్టడుగు స్థాయి నుండి లబ్ధిదారులను గుర్తించి మొదట వికలాంగులకు, యువ వితంతువులకు, ఒంటరి మహిళలకు, స్థలం ఉండి కనీస నివాసయోగ్యం లేని నిరుపేదలకు మాత్రమే మొదటి విడతలో ఇళ్లు కేటాయించుట జరుగుతుందన్నారు. పథకాల కేటాయింపులో గతం లో బిఆర్ఎస్ ప్రభుత్వంలో లాగా రాజకీయాలు చేయకుండా అర్హులైన అందరికీ అందించడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని గుర్తించాలన్నారు. ప్రజాపాలన గ్రామ సభలలో కారుపార్టీ కార్యకర్తలు ఉద్దేశ్యపూర్వకంగా రభస చేయాలని చూస్తే పలుచోట్ల ప్రజలే వారికి బుద్ధిచెప్పారన్నారు. దేశంలోనే మొట్టమొదటి సారి రైతు కూలీలకు కూడా లబ్ధి చేకూరాలని వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరానికి రూ 12000 వేల రూపాయలు ఇవ్వడం చారిత్రాత్మకమైన నిర్ణయమని చెబుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కౌలురైతులను ఆన్యాయం చేసిందని ఆరోపించారు. ఈ నెల 26 వ తారీఖు నుండి రైతు భరోసా ఎకరానికి 12వేల రూపాయలు జమ కానున్నాయి. ప్రజలు ఎవరూ ఆపోహలు పెట్టుకోవాల్సిన అవసరం లేదు అని అర్హులైన అందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంది అని బిఆర్ఎస్ నాయకుల కుతంత్రాలను నమ్మొద్దని ఈ సందర్భంగా మండలం లోని ప్రజలను కోరారు.

# అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించాలి -సీపీయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలు అందించాలని సీపీయం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యుడు బొల్లి సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని తూరుబాక గ్రామపంచాయతీ కార్యదర్శికి శుక్రవారం సమస్యలతో ఒక వినతిపత్రాన్ని అందించి ఆయన మాట్లాడుతూ .. ఉపాధి హామీతో సంబంధం లేకుండా వ్యవసాయ కూలీలందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర సంక్షేమ పథకాలు అమలు చేయాలని, సొంత ఇంటి స్థలం లేని పేదలకు స్థలం కేటాయించి ఇండ్లు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిల్లా ముత్యాలరావు, మల్లారెడ్డి, నక్కసత్యనారాయణ, పోతురాజు, రేవతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ టోర్నీ కరపత్రాలను ఆవిష్కరించిన మండల అధికారులు

పినపాక ప్రభాత వార్త, జనవరి 24.

పినపాక మండల పాత్రికేయులకు సంబంధించిన జర్నలిస్టు కప్ 2025 క్రికెట్ టోర్నీ ఫిబ్రవరి 3న ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం మండలంలో విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో కలిసి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంతో ఉత్సాహభరితంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. నిత్యం ప్రజా సేవలో ఉండే అధికారులు వారి సమయాన్ని కొంత కేటాయించి వినోదంలో పూర్తిగ నిమగ్నం అయ్యే అవకాశన్ని క్రీడలు రూపంలో కల్పించే సదుద్దేశంతో ప్రెస్ క్లబ్, పోలీస్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది. 202425 సంబంధించిన క్రికెట్ టోర్నీ కరపత్రాలను మండల అధికారులైన తాసిల్దార్ అద్దంకి నరేష్, సిఐ వెంకటేశ్వరరావు, ఎంపిఓ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించడం జరిగింది. అనంతరం అధికారులు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై ఉద్యోగరీత్యా తీరిక సమయం లేకుండా ఉండే పలు శాఖలకు సంబంధించిన అధికారులకు ఇలాంటి క్రీడలు నిర్వహించడం అభినందనీయమని ప్రెస్ క్లబ్ సభ్యులను అభినందించారు. టోర్నీ నిర్వహణలో భాగంగా గెలుపొందిన క్రీడాకారులకు సీల్డ్స్ తో పాటు ఆకర్షనీయమైన బహుమతులను అందించడం జరుగుతుంది. కార్యక్రమంలో క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నటువంటి సీనియర్ పాత్రికేయులు బిల్లా నాగేంద్రబాబు, బూర శంకర్, మహేష్, కట్టా శ్రీనివాస్, సంతోష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



